ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Redg. H. 309

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD 112415

ఆంధ్రభూమి చందారేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 4-10 | 4-75 | 5-25 |
| మూడు నెలలకు | 12-25 | 14-00 | 16-00 |
| అర్ధ సంవత్సరానికి | 24-00 | 27-50 | 31-50 |
| సంవత్సరానికి | 47-00 | 54-00 | 62-00 |

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర)

పొదుపుభరతు కొత్తరకం
644 క్రింప్ నైలెక్స్
చీరలు
27 అందమైన డిజైన్ సముదాయాలు
తేజా మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
ఎస్. డి. రోడ్ - సికింద్రాబాద్

సంపుటి 11 : సంచిక 274 * సికిందరాబాద్ 12—7—1971 సోమవారం * 6 పేజీలు 13 పైసలు

# బంజరుభూముల పంపిణీ కార్యక్రమానికి మార్చిదాకా గడువుపొడిగింపు

## సన్నకారు రైతాంగం, వృత్తిపనుల వారికి ప్రయోజనకర పథకాల అమలుకు నిర్ణయాలు

### కేరళ మంత్రివర్గంలో అధికార కాంగ్రెస్ ప్రవేశ సమస

కేరళశాఖ కార్యదర్శి స్పష్టీకరణ

కొచ్చిన్, జూలై 11 (యు ఎస్ ఐ)

కేరళలో సి అచ్యుతమీనన్ నాయకత్వంలో ఐక్యసంఘటన పంతివరంలో పాల్గొనమని ఇచ్చిన ఆహ్వానాన్ని అధికార కాంగ్రెస్ ఆమోదించినదన్నారు. కేరళ అధికార కాంగ్రెస్ కార్యదర్శి మెలెత్ నారాయణన్ నంబియార్ అంగీకరించారు.

కేరళ అధికార కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె కె విశ్వనాథన్ మంత్రివర్గంలో చేరమని వచ్చిన ఆహ్వానాన్ని గురించి కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించి వారి అభిప్రాయాన్ని గ్రహించ గలమని మాత్రమే తెలిపినట్లు శ్రీ నంబియార్ తెలియ చేశారు.

### ధరలను అదుపులో ఉంచడానికి కమిషన్ నియామకానికై యోచన

కాన్పూర్, జూలై 11 (యు ఎస్ ఐ)

ధరలను అదుపులో ఉంచే చర్యలు తీసుకోవడం, వేతనాలు నిర్ణయించడం, కనీస వేతనం నియమించాలని భావిస్తున్నట్లు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బండిదత్ యాదవ్ నేడిక్కడ అన్నారు. ధరల పెరుగుదలను అదుపులో ఉంచేందుకు చర్యలు గైకొనాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి అఖిల భారత కాంగ్రెస్ సూచన చేస్తే ప్రకటిస్తామని అన్నారు. ఆర్థిక మంత్రిత్వశాఖను ఆదేశించారని ఆయన తెలిపారు.

### జిల్లాకలెక్టర్లు, రెవిన్యూ అధికారుల సమావేశానంతరం ముఖ్యమంత్రి ప్రకటన

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్ జూలై 11

ప్రభుత్వ భూముల పంపిణీకి చేపట్టిన తక్షణ కార్యక్రమాన్ని వచ్చే మార్చిదాకా పొడిగించాలని జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారుల సమావేశంలో నిర్ణయించారు.

సమావేశం పరిసమాప్తి అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పరిపాలనా నిర్వహణ పద్ధతులలో క్లిష్టతలను తొలగించడం, అధికారాల వికేంద్రీకరణ తదితరాల ద్వారా సంస్కరణలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.

పరిపాలనా సంస్కరణల పరిశీలనకై ఒక సంఘాన్ని నియమిస్తూ ఆగస్టు 15 లోగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.

సర్వసాధారణంగా భూముల పంపిణీ కార్యక్రమం సంతృప్తికరంగానే సాగుతున్నదని సమావేశం అభిప్రాయపడింది. 1961 నవంబరునుండి సుమారు 11 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ చేశాయి.

అభివృద్ధి కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయడానికి, జిల్లా పరిపాలనను మెరుగుపరచడానికి గైకొనవలసిన అనేక చర్యలగురించి ఈ సమావేశంలో చర్చించారు.

జిల్లా ప్రధానాధికారులు ఈ సమావేశాన్ని గత శుక్రవారంనాడు రాష్ట్ర గవర్నరు శ్రీ బందూభాయి దేశాయ్ పాల్గొనబడ్డారు.

సమావేశానంతరం విడుదల చేసిన పత్రికా ప్రకటనను బట్టి సమావేశంలో బలహీనవర్గాలకు ప్రయోజనకరమైన పథకాల పరిశీలనకు అధిక సమయం వినియోగించారు.

సన్నకారు రైతాంగంలోనూ ఉద్యోగంలేని పథకాలకింద రాష్ట్రంలో ఇప్పటికే 3000 మందికి సహాయం లభించినది.

ఆర్థికంగా అంతటా పాటవం లేనివారికి బ్యాంకులకు 70 లక్షల రూపాయల ప్రత్యేక సహాయం చేశారు. సహాయం మొత్తం సన్నకారు రైతాంగానికే పరిమితంచాలని సమావేశంతో నిర్ణయించారు.

తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఎక్సిమిషన్ సర్టిఫికెట్ ఫీజు వసూలును నిలిపివేయాలని కూడా నిర్ణయించారు.

సహకార సంఘాలనుండి రుణాలు తీసుకోవడంలో గల ఇబ్బందులను తొలగించడానికి రుణగ్రహీతలు పాలుపు దివాళాలు, తాత్కాలికం తెలియాలన్న నిర్బంధాన్ని కూడ సడలించాలని నిర్ణయించుకున్నారు.

వాణిజ్య బ్యాంకులు సన్నకారు రైతాంగానికి సహాయపడడానికి ముందుకు రావాలని, ప్రభుత్వ సంస్థలకు బ్యాంకులకు మధ్య ఇతోధికంగా సమన్వయం ఉండాలని కలెక్టర్ల సమావేశం అభిప్రాయపడింది.

పాడి పశువులు మేకలు, గొర్రెలు కొనుగోలుకు 2000 రూపాయల దాకా రుణాలు పూచీకత్తు లేకుండా ఇవ్వవచ్చునని రిజర్వ్ బ్యాంకు ఇచ్చిన అనుమతిని పూర్తిగా ఉపయోగించుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు.

చేతివృత్తి పనివారు, కుమ్మరి, వడ్రంగి, కమ్మరి, రజక, క్షురక మొదలైన వృత్తులవారి నైపుణ్యాభివృద్ధికి కూడా పథకాలలో వారికి ఆర్థికసాయం అందించడానికి చర్యలు రూపొందించాలని మత్స్య పరిశ్రమకులు జీవన స్థితిగతులను బాగుపరచడానికి ప్రత్యేక పథకాలు రచించాలని నిర్ణయించారు.

గ్రామీణ నిర్మాణపనులు చేపట్టిన మొదటి సంవత్సరం (1970-71)లో కోటి 80 లక్షల పనులు పూర్తి కాగా ఈ సంవత్సరానికి 3 కోటి 50 లక్షల పనులు పూర్తి చేయాలని లక్ష్యం నిర్ధారణ చేశారు. ఈ పనులు పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న చోట నిరుద్యోగులుగా ఉన్న ఇంజనీర్ల సేవను ఉపయోగించుకోవాలని సమావేశం సూచించింది.

పాలనా యంత్రాంగం నిర్వహణవిధులు నిబంధనలను తూచ తప్పకుండా పాటించడంవల్ల అయ్యే జాప్యాన్ని నివారించడానికి సాధ్యమైనంతవరకు అధికారాలను కింది అధికారులకు దత్తం చేయాలని కూడా కలెక్టర్లు నిర్ణయించుకున్నారు.

ప్రభుత్వ బంజరు భూములపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి భూమిలేని వారికి పంచాలని ప్రజాకోర్టుల కింది భూములకు దరఖాస్తు నిర్ణయించే అధికారం కలెక్టర్లకు ఇవ్వాలని కూడా నిర్ణయం గైకొన్నారు.

భూ కమతాల చట్టం క్రింద మిగులు భూములను 1971 డిసెంబరులోగా స్వాధీనపరచుకోవాలని కలెక్టర్లు నిర్ణయించుకున్నారు.

జిల్లా పారిశ్రామిక పథకాలు రూపొందించడం, గిరిజన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడం, పారిశ్రామిక వాడలను పూర్తి వినియోగంలోనికి తీసుకురావడం గురించి కూడా నిర్ణయాలు గైకొన్నారు.

సమతాభివృద్ధి, సంఘ సంక్షేమ కార్యక్రమాలలో వందశాతం నమితులు. జిల్లా పరిషత్తుల కృషి వినియోగం, పెద్దల్లు కులాలు, తాతలకు గృహనిర్మాణ పథకాల విషయాలలో కూడా నిర్ణయాలు తీసుకున్నారు.

### క్రెమిన్‌లో తిరిగి స్టాలిన్ చిత్రాలు

త్రివేండ్రం జూలై 11 (యు ఎస్ ఐ)

సోవియట్ యూనియన్‌లో స్టాలిన్ విగ్రహాలు చతుర్దిశల తిరిగి కన్పిస్తున్నాయని అయితే స్టాలినిజం మాత్రం అక్కడ కన్పించడంలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అన్నారు.

శ్రీ మీనన్ ఇటీవల సోవియట్ యూనియన్‌నుండి తిరిగి వచ్చారు.

"అయితే స్టాలిన్‌వాదం ప్రజలదృష్టిలో దూరమైపోయారు"నిఆయనఅన్నారు.

### జైలునుంచి పారిపోతున్న నక్సలైట్లపై కాల్పులు: ఐదుగురి మృతి

కలకత్తా, జూలై 11 (పిటిఐ యు ఎస్ ఐ)

కలకత్తాలోని అలిపూర్ సెంట్రల్ జైలులోని ఖైదీలకు వార్డులకు మధ్య నిన్న అరిగిన ఘర్షణలో ఐదుగురు ఖైదీలు మరణించారు.

ఖైదీల దాడి జరిగినందున పిడే వార్డులకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఖైదీలు గ్రిల్లు తలుపు కొట్టిన నందిర్ మండల్ అనే వార్డర్ వచ్చి తలుపులు తెరవగా దాదాపు యాభై మంది ఖైదీలు ఒకసారి తోడుకుని వచ్చి అయనను కత్తులతో పొడిచినారు. కలకత్తా దక్షిణ విభాగం పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ బి కె సాహా దీనిని తీవ్రతరంగా చెప్పారు.

ఖైదీల జాబితాలోనున్న ఒక నిబద్ధుడు

(మిగతా 2వ పేజీలో)

### తూర్పు పాకిస్తాన్‌పట్ల సామరస్య ధోరణికై యాహ్యాకు భుట్టోసూచన

కిసింజర్ ద్వారా నిక్సన్‌కు యాహ్యాఖాన్ సందేశం

న్యూఢిల్లీ, జూలై 11 (పిటిఐ)

పెకింగ్‌లో నిక్సన్ సలహాదారు డాక్టర్ కిసింజర్ చేసిన ఉపయోగం ఎట్టి పెకింగ్ ఆ సమస్యలను ఇరువురికీ ఆమోదయోగ్యంగా పరిష్కరించి అయిలరిపెట్టాలని నాయకులు గట్టిగా ఉన్నారు. కిసింజర్ కమిలీ పరిస్థితులను కలుసుకున్నారు. పరిస్థితి సరియైన సమాధానం చెప్పి తీరవలసి ఉన్నదని ఆయన అన్నారు.

కిసింజర్ ద్వారా యాహ్యాఖాన్ ప్రెసిడెంట్ నిక్సన్ సందేశం పంపారని వికాడా ఆయన అభిప్రాయపడ్డారు.

### జాపికాలి 17 మంది మృతి

అయోధ్యా, జూలై 11 (పిటిఐ)

అల్వార్ జిల్లాలోని ఒక గ్రామంలో ఒక పాతబావికాలి మొత్తం 17 మంది మరణించారు. వీరిలో 12 మంది స్త్రీలు ఇద్దరు పిల్లలు.

### అధికార కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. సభలు సిమాలో ఏర్పాటు

కాన్పూర్, జూలై 11

అధికార కాంగ్రెస్ ఎ ఐ సి సి మహాసభలు అక్టోబర్ 8-10 వరకు సిమాలో జరుగుతాయని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పండితదీయాదవ్ నేడిక్కడ చెప్పారు.

ఆగస్టులో పార్టీ కార్యవర్గ సమావేశం జరగవచ్చునని ఆయన అన్నారు.

### పీహార్ పి. వి. డి. ప్రభుత్వాన్ని ముప్పు

పాట్నా, జూలై 11 (పిటిఐ)

బీహార్‌లో పి వి డి ప్రభుత్వానికి ప్రమాదం ఏర్పడినది.

గరిష్ఠ భూపరిమితి చట్టం అమలుగురించి ప్రభుత్వ పరిమితి చట్టం విషయమై అధికార కాంగ్రెస్ మిత్రపక్షాలు కమ్యూనిస్టు పార్టీల పక్షపాతి పక్షాలు నిరసించడం లేదు. నిన్న రాత్రి మిత్రపక్షాలు కమ్యూనిస్టులకు పరిపాలనా సమావేశమై ప్రభుత్వానికి మద్దతునివ్వరాదని నిర్ణయించినట్టు తెలిసింది.

ప్రభుత్వంలో చేరకుండానే మిత్రపక్షాలు కమ్యూనిస్టుపార్టీ పి వి డి ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాయి.

నిన్న విధానసభలో కాలనిర్ణయం లేకుండా బాయిదాపోయిన సమస్యలు సమావేశంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఒక తీర్మానంలో ఆలోచించినది.

ఈరెండు బిల్లులను ఆమోదించాలన్న ఒప్పందాన్ని ఉల్లంఘించి విధానసభను హఠాత్తుగా బాయిదా వేయడాన్ని కమ్యూనిస్టుపార్టీ తీర్మానంలో తీవ్రంగా ఖండించారు.

అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ రామ్‌జయపాల్ సింగ్ ఉద్యోగులు ప్రయత్నిస్తే అయన అనారోగ్యంగా ఉన్నారని తెలుస్తున్నది.

### అహ్మదాబాద్ బ్యాంకు నుండి 42 లక్షలు స్వాహా

అనసంఘ్ అధ్యక్షులు వాజపేయి పిల్లడి

భోపాల్ జూలై 11 యు ఎస్ ఐ)

ఇటీవలి అంతర్ ఎన్నికలకుముందు అహ్మదాబాదులో జాతీయం చేసిన ఒక బ్యాంకునుండి 42 లక్షల రూపాయలను మోసపు పద్ధతుల్లో కొందరు కాజేశారని జనసంఘ్ అధ్యక్షులు ఎ బి వాజపేయి తెలిపారు.

తమకు అందిన సమాచారాన్ని అనుసరించి అపహరించిన మొత్తం 80 లక్షలని కాని కేంద్ర అరికట్టే అధికారులు సరికాదని 42 లక్షలేనని తెలియ చేశారని వాజపేయి సూచించారు. ఆ బ్యాంకులోని కొందరు ఉద్యోగులను పట్టుకొంటారని ఈ కేసు సందర్భంగా అరెస్టు చేశారని వారి నుండి కొంత డబ్బు రాబట్టారని చవాన్ తమకు వ్రాసిన లేఖలో తెలిపారని వాజపేయి అన్నారు.

### ఢాకా పరిసరప్రాంతాలలో ముక్తిఫౌజ్ గెరిల్లాల పెచ్చరిల్లిన

#### పలువురు పాక్ సైనికుల మృతి: కొన్ని సైనిక శకటాలు ధ్వంసం

అగర్తలా, జూలై 11 (పిటిఐ)

ఢాకా దాని పరిసర ప్రాంతాలలో ముక్తిఫౌజ్ గెరిల్లాలు గత మూడురోజులుగా తమ దాడులను ఉధృతంచేసి పాకిస్తాన్ సైన్యాన్ని నిరంతరం వేధించుతున్నాయి. బాంబులతో సైనిక కేంద్రాలపై దాడులను చేసి తీవ్రంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి.

ఢాకాకు సమీపంలోకల టిటిజారుపట్టణ కొత్త మార్కెట్ వద్ద పాకిస్తాన్ సైనిక కేంద్రాలపై ముక్తిఫౌజ్ గెరిల్లాల బాంబులతో ఉసెల్ 1, 0 తేదీలో దాడులు చేసి ఒక అధికారితోసహా ఇరవై మంది పాక్ సైనికులను చంపివేశారు. నలుగురు ఐదుగురిని గాయపరిచారు.

ఢాకాలోని గలిస్తాన్ సినిమాథియేటర్పై గెరిల్లాలు జూలై 7వ తేదీన బాంబులతో దాడిచేసి ముగురు పశ్చిమ పాకిస్తానీలను చంపివేశారు.

ఢాకాకు కొన్నిమైళ్ల దూరంలోకల నారాయణగంజ్ వద్ద ఒక కొరుకుడునందై జూలై 8వ తేదీ దాడిచేసి ఐదుగురు పశ్చిమ పాకిస్తానీలను తీవ్రంగా గాయపరిచారు. గెరిల్లాలు తమ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైనిక పటాలాలను పెంచారు.

ఖుల్నా జిల్లాలోని ఖాలిషపూర్ పోలీసు ఔట్‌పోస్టుపై గెరిల్లాలు దాడిచేసి ఏడుగురు సంతాల్ పోలీసులను గెరిల్లాలు చంపారు.

టోంగి పారిశ్రామిక ప్రాంతంలోనున్న ఢాకా చుట్టుపట్టులందు బంగ్లా దేశ్ ముక్తిఫౌజ్ పారిశ్రామిక ఉత్పత్తిని తుంటరిచేస్తున్నాయి. పలుచోట్ల విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయాన్ని కలిగించాయి.

బంగ్లాదేశ్ వైపుభాగంలో ముక్తిఫౌజ్ గెరిల్లాలు చిత్రాంగ్ జిల్లాలోని నాటాడ్ ఆగస్టు ప్రేక్షకులను ముక్తిఫౌజ్ జరిపిన దాడులను ఇద్దరు ఆర్మీ కాలాలోసహా 10 మంది పాకిస్తాన్ సైనికులు హతులైనారని వైర్లెస్ కమాండ్ ముక్తిఫౌజ్ ఏదాని అధికారి మేజర్

(మిగతా 2వ పేజీలో

### విద్యుత్ ఉత్పాదనకు బలిమెలడామ్ ఎత్తును పెంచే సంకల్పం

#### ఒరిస్సా ముఖ్యమంత్రి విశ్వనాథదాస్ వెల్లడి

హైదరాబాద్, జూలై 11 (యు ఎస్.ఐ)

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు పెద్దగా ఒరిస్సా ప్రభుత్వం బలిమెలడాము ఎత్తును 496 మీటర్లకు పెంచడానికి నిర్ధయించినది.

బలిమెల డామును ఈ ఎత్తుకు నిర్మించడం వచ్చే జూన్ వరకు సాధ్యం కాగలదని అనుకుంటున్నారు.

నేడు బలిమెల ప్రాజెక్టు కంట్రోలు బోర్డు సమావేశంలో ఒరిస్సా ముఖ్యమంత్రి విశ్వనాథదాస్ ఈ సమాచారాన్ని వెల్లడించారు. బలిమెలడామును ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలు రెండు కలసి నిర్మిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డులో ఆంధ్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం ఉన్నది.

డాము ఎత్తును పెంచడం వల్ల మొదట అంచనా వేసిన 24 కోట్లకు బదులు దీని నిర్మాణవ్యయం 36 కోట్లు కాగలదు.

బలిమెల ప్రాజెక్టును ఎగువ సీలేరు ప్రాజెక్టుతో ఒక సంవత్సరంలోగా కలిపే ప్రతిపాదనకలదు.

1972-73లో ఒరిస్సా విద్యుచ్ఛక్తి ట్రాన్స్‌మిషన్ లైన్లను వేయగలరు. ఈ ప్రాజెక్టువల్ల లభించే విద్యుచ్ఛక్తి మిగులు ఉంటే ఎక్కువలో ఆంధ్రప్రదేశ్‌కు ఆ మేరకు విద్యుత్తు లభించగలదు.

### రక్తపు కేన్సర్ వ్యాధికి ఆయుర్వేద చికిత్స

#### దక్షిణ భారత వైద్యుని పరిశోధన

మద్రాసు జూలై 11 (పిటిఐ)

దక్షిణ భారతంలోని తంజావూరులో ఉన్న సరస్వతి మహల్ గ్రంథాలయంలో శుద్ధ ఆయుర్వేద వైద్య విధానం గురించి పరిశోధన చేస్తున్న ఒక వైద్యుడు 'లుకేమియా' అనే రక్తపు కేన్సర్ వ్యాధికి చికిత్స తనుక్కన్నట్టు ప్రకటించారు. (రక్తపు కేన్సర్ వ్యాధివల్ల మరణం సంభవమయినదే.

దాదాపు డజనుమంది లుకేమియా రోగులకు మూలికల రసాన్ని, లవణాలను మిశ్రమంచేసి రూపొందించిన మాత్రల ద్వారా చికిత్సచేసి నయంచేసినట్లు డాక్టర్ షణ్ముగం ప్రకటించారు.

మధుమేహ వ్యాధిని నయం చేయడానికి కూడా మూలికా చికిత్సను కనుగొన్నట్టు డాక్టర్ షణ్ముగ వేలన్ ప్రకటించారు.

### సార్వత్రిక జీవిత భీమా పథకానికి రాష్ట్రపతి సమర్థన

బెంగుళూర్ జూలై 11 (పిటిఐ)

బ్రిటన్ తదితర దేశాలలోవలె మన దేశంలో కూడా సార్వత్రిక ఆరోగ్య భీమా పథకాలు అమలును రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ సమర్థించారు.

ఇక్కడి విక్టోరియా ఆసుపత్రి వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవంచేసి ప్రసంగిస్తూ ఆయన పూర్వులు వాడిన "ఆయుర్వేదం" అన్న మాట సర్వ సమగ్రమైనదని ఆయన అన్నారు.

మైసూర్ గవర్నర్ శ్రీ ధర్మవీర ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

### మొరాకో రాజుపై తిరుగుబాటు దారుల హత్యాయత్న వైఫల్యం

#### ప్రముఖులైన కుట్రదారులకు మరణశిక్ష

రబాత్, జూలై 11 (ఎ ఎఫ్ పి.)

మొరాకోరాజు హసన్ నిన్న తన 42వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న సమయంలో తిరుగుబాటు దారులైన సైనికాధికారులు అకస్మాత్తుగా ఆ ఉత్సవం జరుగుతున్న భవనంపై దాడిచేసి కాల్పులు జరిపిన సందర్భంగా కొంత మంది ఉన్నతాధికారులు మరణించగా వారితోబాటు మొరాకోరాజు హసన్ కూడా మరణించినట్టు సైనికాధికారుల వశమైన మొరాకో రేడియో ప్రకటించినట్టు జరిగింది.

కాని మొరాకోరాజు హసన్ ఆ హత్యాప్రయత్నం నుండి తప్పించుకున్నట్టు సైనికుల తిరుగుబాటును అణచివేసి తిరిగి తన అధికారాన్ని ప్రకటించుకొనగలిగినట్టు రాత్రి తెల్లవారే సమయానికిగాని తెలియరాలేదు.

రేడియోస్టేషన్‌ను స్వాధీనం చేసుకున్న సైనికాధికారులు రేడియోలో నిన్న రాత్రి ప్రకటన చేస్తూ "రాజు మరణించారు. రిపబ్లిక్ జిందాబాద్" అని వెల్లడించారు. కాని రెండుగంటల అనంతరం వారి ప్రకటనలు నిలచిపోయాయి.

మొరాకోరాజు హసన్‌కు విశ్వాసపాత్రులైన సైనికాధికారులు తిరుగుబాటు దారులను వెంటాడి రేడియోస్టేషన్‌ను స్వాధీనం చేసుకున్న వారిని సైనిక ప్రధానకార్యాలయంలో ఉన్న తిరుగుబాటుదారులను నిర్బంధంలోనికి తీసుకున్నారు.

సైనిక శిక్షణాలయం ప్రధానాధికారి కలనవ అబాలో నాయకత్వంలో అపోలో హామోలోని సైనిక శిక్షణాలయం అధికారులు నిన్న మొరాకోరాజును హత్యచేయాలని ప్రయత్నించినట్టు తెలియవచ్చింది.

తిరుగుబాటు దారుల నాయకత్వంలో సైనికులదళాలు పూర్తి యుద్ధ సన్నాహంతో, మొరాకన్ పోలీసుదళాల సహకారంతో నిన్న సాయంత్రం రబాత్ నగరాన్ని ఆక్రమించి ప్రధానకేంద్రాలన్నింటినీ కాపలాకాస్తు ఉండి పోయారు. వారు తిరుగుబాటుదార్ల ఆజ్ఞలు పాటిస్తున్నారో లేక రాజు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్నారో ఎవ్వరికీ తెలియరాలేదు.

మొరాకో రేడియోలో స్వాధీనం చేసుకున్న సైనిక తిరుగుబాటు దారులు దాదాపు రెండు గంటల సేపు రేడియోలో మిలిటరీ సంగీతాన్ని వినిపించిన తర్వాత "రాజు చనిపోయారు రిపబ్లిక్ జిందాబాద్" అని తదవ తదవకు ప్రకటించారు. దాదాపు 2గంటలసేపు అలా ప్రకటనలు వెలువడిన అనంతరం హఠాత్తుగా రేడియో ప్రసారం ఆగిపోయింది.

నిన్న మొరాకోరాజు హసన్ తన 42వ జన్మదిన సందర్భంగా రబాత్‌కు 20 కిలోమీటర్ దూరంలో స్కైరాట్ వద్దనున్న వేసవి విశ్రాంతి భవనంలో ప్రభుత్వాధికారులు, రాష్ట్ర ప్రతినిధులు ఇతర నన్నిహితులతో కలసి ఉత్సవ వేడుకలలో ఉన్న సమయంలో ఈ తిరుగుబాటు జరిగింది.

రబాత్ నగర ప్రజలెవ్వరూ బయటకు రాకుండా ఉండే నిమిత్తం నిన్న సాయంత్రం నగరమంతటా తిరుగుబాటు దారుల తుపాకుల చేతుల్లోనే ఉన్నారు.

తిరుగుబాటు దారులు మొరాకో రేడియో తిందాన్నగాక టెలివిజన్ ట్రాన్స్‌మిటర్ సైతమూ, దాని పరిసర ప్రాంతాన్నీ పూర్తిగా తమ స్వాధీనం చేసుకున్నారు.

తిరుగుబాటు సైనికదళాలు రాజుహత్యాప్రయత్నంలో కొన్ని గంటలసేపు మొరాకో ప్రాంతాన్నంతటినీ తమ స్వాధీనం చేసుకొనగలిగినా రాత్రి తెల్లవారుజామున 4-30 గంటల సమయానికి రాజుకు విధేయులైన సైనికాధికారులు తిరుగుబాటు దారులపై దాడిచేసి వారినుండి రేడియో

(మిగతా 2వ పేజీలో)

సేవింగ్స్ బ్యాంక్ డిపాజిటర్లకు శుభవార్త

కెనరా బ్యాంక్

వారు

లైఫ్ ఇన్సూరెన్స్ పథకానికి డిపాజిట్ జతపరచబడింది

ఇప్పుడు మీరు మూడవ నిల్వచేసిన అదనపు లాభం పొందండి క్రొత్త ఇన్సూరెన్స్ రక్షణ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో కలసి కెనరా ఏర్పాటు ప్రకారం, బ్యాంకువారు ఒకటి లేకుండా వివిధం పథకాలను చేయగలరు వడ్డీ సులభం ప్రత్యేక పరీక్ష లేదు ఈ పథకం క్రింద మీ వద్ద సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్ ప్రారంభించండి మామూలుగా నిధి వడ్డీని పొందగలరు గ్రామీణ బ్రాంచిలో రు 400/- పట్టణ బ్యాంకులో రు 1000/- కనీస నిల్వయున్న యెడల నిల్వరూపంగా నిర్వహించబడును మీ వయస్సు 18-40 నం మధ్య వున్న సరాసరి నిల్వ (రు 10,000/- గరిష్ఠ ఇన్సూరెన్సు లాభం రిటేంపగును అదే సరాసరి నిల్వ మీ వయస్సు 41-కి మధ్య వుండే యెడల (రు 5,000/- గరిష్ఠ సరాసరి నిల్వ పొందండి)

నేడే మీ ఇన్సూర్డ్ సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటు ప్రారంభించండి

మూడు విధముల లాభం గలదు

సేవింగ్స్, వడ్డీ మరియు ఇన్సూరెన్సు

వివరాలకు: మా లేక బ్రాంచీలలో వచ్చి కలవండి సంప్రదించండి

కెనరా బ్యాంక్

(ప్రధాన కార్యాలయం బెంగుళూరు-2)

అభివృద్ధికై సేవ చేస్తున్నాము-
సేవ చేయుటకై అభివృద్ధి చేస్తున్నాము.

# ప్రజాసమితి నుండి హైదరాబాద్ జిల్లా నాయకుల రాజీనామా

## ప్రత్యేక రాష్ట్ర లక్ష్యానికి విరుద్ధంగా చర్చలు సాగిస్తున్నందుకు నిరసనగా చర్య

హైదరాబాద్, జూలై 11

తెలంగాణా ప్రజాసమితి జిల్లా హిం వట్టం తాలూకా అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి.రామునాథరెడ్డి హైదరాబాద్ జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీజ వెంకట నరసింహారెడ్డి ప్రజాసమితినుండి విడిపోవుటకు నిర్ణయించుకొన్నట్లు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు

వారు తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

తెలంగాణా ఉద్యమం ఏ ఆశయసిద్ధి కొరకు ప్రారంభమైనదో అందరికి తెలిసినదే. అలజడిసాయుధ అధిగమించి ఉద్యమాన్ని రాజకీయస్థాయికి తనేతప్ప తలంగాణా రాష్ట్రం సాధించడానే నైపంలో తెలంగాణా ప్రజాసమితి రాజకీయ పార్టీగా రూపొందించాడు ప్రత్యేక రాష్ట్రంకన్న తలంగాణా ప్రజలకు, ప్రజాసమితికి వేరే ఏవరాష్ట్రాన్నా ఆమోదయోగ్యంకాదని నాయకులు పదేపదే నొక్కి చెప్పుటంగూడా అందరికి తెలిసినదే కాని ప్రజాసమితి అధిష్ఠానవరంగా భావించబడే అగ్రనాయకుల కేంద్ర నాయకులలో సంప్రదింపులు జరిపేటివి, ప్రజాసమితి ఏకైకపవి తాశయమైన ప్రత్యేక తలంగాణా రాష్ట్రసాధనకు ఏమాత్రం తలుగజేసేరాగకనబడుతున్నది ప్రజాసమితి అగ్రనాయకుల ఈ తిరోగమన విధానం ప్రజాసమితిలోని క్రింది 6 కోట్ల 12 లక్షల 19 వేల రూపాయల శ్రేణికి ఆమోదయోగ్యంగా లేక పోగా, దీనిని మంజూరు చేసినది

కాంగ్రెస్ కార్యకర్తలను వర్గ రాజకీయాల కొరకు ఉపయోగించుకొనేవారనే దురుద్దేశముతో పెదదారిపట్టించి తమ స్వార్థ ప్రయోజనాలను సాధించుకొనేవారే ప్రధానంగా తనబడుతున్నది కాబట్టి అగ్రనాయకులుగా చెలామణి అవుతున్నారు. ఇట్టిదిన ఈ వర్గ రాజకీయ నడిగుంటలో ఎడి కొట్టుకోవడంకంటే బయట పరదేశ సామాన్యునికి శ్రేయస్కరంగా ఉండుదనే నిర్ణయానికి వచ్చినాము. ఇదే రాజకీయ విజ్ఞతగా భావిస్తూ మేము తెలంగాణా ప్రజాసమితి నుండి విడిపోతున్నాము

## హోటళ్ళ అభివృద్ధికై యాత్రికశాఖ రుణసహాయ పథకం

న్యూఢిల్లీ, జూలై 11 (యు.ఎన్.ఐ)

హోటళ్ళ అభివృద్ధికై యాత్రికశాఖ పాలుపంచి రుణాలు ఇచ్చే పథకం ఎక్కువ వాడుకోవాలని చూస్తోంది. ఇప్పటి వరకు పథకంలో వలే కింద దానికన్నా హోటళ్ళ అభివృద్ధికి ఎక్కువ రుణాలను ఇచ్చారు నాలుగవ ప్రణాళికలో ఈ నిమిత్తం ఐదు కోట్ల రూపాయలను ప్రత్యేకించారు ఇంతవరకు యాత్రికశాఖ హోటళ్ళ అభివృద్ధికై ల్వర్ మందుగుండు సామగ్రి, పాత్ర సామగ్రి విస్తారాల పార్టీ సాహిత్యం పట్టబడినవి

## పోలీసులతో ఘర్షణలో గిరిజన నక్సలైట్ సవర గంగడు మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 11 [పిటిఐ]

శ్రీకాకుళం జిల్లా నిరిపికొండ సమీపంలోకల కొదిపిల్లగూడవద పోలీసులు నక్సలైట్లకు మధ్య జరిగిన ఘర్షణలో గిరిజన నక్సలైటు సవర గంగడు మరణించాడు

ఆ ప్రాంతంలో నక్సలైట ప్రభావితమైన పోలీస్ పార్టీమీద నాటుబాంబులు ఎం.ఎల్ తుపాకులతో ఆరుగురు నక్సలైట్లు దాడి చేశారని అధికార సమాచారం అందుతున్నది పోలీసుల ఎదురు కాల్పులు జరుగగా నక్సలైటు పారిపోయారు పోలీస్‌ల ఆ ప్రాంతాన్ని గాలించగా తుపాకి దెబ్బలకు చనిపోయి ఉన్న గిరిజన నక్సలైట్ సవర గంగడు కాళ్ళుదొరికాయి ఆ సమయంలో ఒక ఎం.ఎల్ తుపాకి ఆరు రౌండ్ల ఇతర సామగ్రి కలదు నిషేధిత కాన్పించినవి పోలీసులు ఇంతా ఆ ప్రాంతాన్ని గాలిస్తున్నారు

వరంగల్ జిల్లాలోని జీడివాగు, లోతుగు అడవి ప్రాంతంలో గిరిజనకవారం పోలీసుల జరిపిన దాడిలో తామియ మడి పేరు లక్ష్మక్క అనే అతివాద స్త్రీ చనిపోయినది ఆమె భీమన్న దళంలో సభ్యురాలు పోలీసులకు ఆమె వద్ద ఆరు తూటాలు రెండు చేత బాంబులు పిస్తోళ్లు లభించాయి మంగళవారం పోలీస్ స్టేషన్‌కు 15 పైకు దూరంలో ఈ ప్రదేశం ఉన్నది పోలీసులు ఈ అడవి ప్రాంతాలలో నక్సలైట్లకై గాలిస్తుండగా ఇద్దరు స్త్రీలతోసహా పదుగురు అతివాదులు ఒక బస్సులిని, బెడిపీటుబాటు చేసుకొనిముగ్గురు వందలగజాల దూరం నుండి కాలు జరిపారు పోలీసుల ఎదురు కాల్పులు జరుపగా వారు పారిపోయారు పోలీస్‌లు చెన్నాది నక్సలైట్ స్త్రీను పట్టుకున్నారు వారి వద్ద పోలీసులకు గ్రేడు టాన్స్‌మిటరు రివాల్వర్ మందుగుండు సామగ్రి, పాత్ర సామగ్రి విస్తారాల పార్టీ సాహిత్యం పట్టబడినవి

# తూర్పుబెంగాల్ దారుణ పరిస్థితిపై ప్రపంచ బ్యాంకు నివేదిక

వాషింగ్టన్ జూలై 11 (రాయిటర్)

తూర్పు బెంగాల్‌లో పశ్చిమ పాకిస్తాన్ సైనికులు అనేక దారుణాలను జరుపుతున్నారని, ఆర్థిక వ్యవస్థ భగ్నమై అరాజక స్థితి ఏర్పడినదని, క్షామం ఏర్పడే అవకాశాలున్నాయని ప్రపంచ బ్యాంకు నివేదికలో పేర్కొన్నారు

ఈనివేదికను బ్యాంకు డైరక్టర్లకు ఐటివల అందచేశారని అభిజ్ఞవర్గాల తెలుపుతున్నాయి రాజకీయ కారణాలవల ఈ నివేదికను వ్యతిరేకులకు విడుదల చేయలేదు

కొంతకాలం పాకిస్తాన్‌లో పర్యటించినది బ్యాంకు ప్రతినిధి వర్గం పర్యటించినది తూర్పుబెంగాల్ పరిస్థితిపై ఆ ప్రతినిధి వర్గం అభిప్రాయాలను గతనెల 21వ తేదీన పారిస్‌లో సమావేశమైన వరకొంపు పాకిస్తాన్ సహాయ దేశాలకు తెలిపారు గత మంగళవారం బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు సమావేశం కాగా వారికి ఈ ప్రతినిధివర్గ నివేదికను అందచేశారు

ఇస్లామాబాద్ ప్రభుత్వంతో ఈ ప్రతినిధి వర్గం నివేదికను చర్చించారు

ప్రపంచబ్యాంకు బృందం నివేదికను విడుదల చేయకుండా ఉండడంలో అమెరికా ప్రభుత్వం హస్తం ఉన్నదని తెలుస్తున్నారు పాకిస్తాన్‌కు ఆర్థిక సైనిక సహాయాన్ని నిలిపివేయడాన్ని కాని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ప్రభుత్వాన్ని ప్రపంచ రాజ్యాల మధ్య ఒంటరిదాన్నిగా చేయడాన్ని కాని అమెరికా అంగీకరించడం లేదు పాకిస్తాన్‌కు తనమద్దతును నిక్సన్ ప్రభుత్వం కొనసాగించ దలుస్తున్నది

## పరీక్షా కేంద్రాల మార్పు పట్ల ఆక్షేపణ

(ఆంధ్రభూమి విలేకరి)

రేపుమాపటి జూలై 11

జూలైలో జరిగిన ఎస్ ఎస్ సి పరీక్షలకు ప్రైవేట్ అభ్యర్థులు తమకు దగ్గిరలోని పరీక్షా కేంద్రంలో హాజరగుటకు అనుమతించుటకై దరఖాస్తు చేయగా బోర్డు అధికారులు కరీంనగర్, పెద్దపెల్లి మొదలైనచోట్లకు అభ్యర్థుల హాలిటికెట్లను ట్రాన్స్‌ఫరీ చేసి ఎంపరంజరిగిందని, బాలురే కాకుండా బాలికలకూడా ఇలా దూర ప్రాంతాలకు వేయడం మూలంగా చాలా ఇబ్బంది కలిగిందనీ, కొంతమంది అసౌకర్యాల కారణంగా పరీక్షలకుకూడా హాజరు కాలేక పోయారనీ, చెప్పుకుంటి ఎస్ ఎస్ సి పరీక్ష ప్రైవేట్ అభ్యర్థులు విమర్శించారు

ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల, వేములవాడలో తమకు సమీప కేంద్రాలున్నా అచ్చటికి పంపకుండా కరీంనగర్, పెద్దపెల్లి వంటి దూర ప్రాంతాలకు పంపడం శోచనీయమనీ, ఈ విషయమై ఉన్నతాధికారులను సంప్రదించగా మద్రాసులోని కంప్యూటర్లపై ఈ పర్యాయం మార్కుల పటికలు తయారవుతాయనీ, ఆకారణంగా ప్రైవేట్ అభ్యర్థులు సందరినీ ఒకచోటచేసి వారి జాబితాలను విడిగావంపిచే సౌకర్యం కోసం ఇలా జరపాల్సి వచ్చిందని తెలిపారనీ ఇలా బోర్డువారి సౌకర్యంకోసం వందలాది అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేయడం శోచనీయమనీ వచ్చే పరీక్షలోనైనా అభ్యర్థులు తెలుపుతున్న కేంద్రాలలోనే పరీక్ష ఇచ్చే సౌకర్యం కల్పించాలనీ వారు అధికారులకు విజ్ఞప్తిచేశారు

## బెంగాల్ హింసా సంఘటనలలో 8 మంది మృతి

కలకత్తా, జూలై 11 (పిటిఐ యు.ఎన్.ఐ)

కలకత్తాతో సహా, 24 పరగణాలు, హౌరా, హుగ్లీ జిల్లాలలో నిన్న జరిగిన హింసా సంఘటనలలో ఎనిమిది మంది మృతిచెందారు ఒక ట్రాఫిక్ పోలీసు తీవ్రముగా గాయపడాడు

ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌పై దాడి జరిగిన దుండగులు ఆయనవద్ద నుండి రివాల్వర్ లాక్కుపోయారు

కతిపోట్లు తుపాకి గుండ్ల గాయాలుగల రెండు మృతదేహాలు సీల్దా రైల్వేస్టేషన్‌లో దొరకాయి జాదవ్‌పూర్ ప్రాంతంలోని పుకియారా వంతెన కింద నీటిలో ఒకయువకుని శవాన్ని కనుగొన్నారు

హుగ్లీ జిల్లాలోని బస్సుబేరియా రైల్వే స్టేషన్‌లో ఒక బ్యాగన్‌సు బద్దలు కొడుతున్న వ్యక్తిపై పోలీసులు కాల్పులు జరుపగా ఆయన మరణించాడు బస్సు బేగియాలో వలోకవ్య కిని గతరాత్రి కతిలో పొడిచి చంపారు

తూర్పు కలకత్తాలో ఒక టిపా కార్మికుని హత్యచేసారు అయుధాలు ధరించిన కొంతమంది యువకులు ఒక రేషన్ దుకాణంపై దాడిజరిపి ఐదువందల రూపాయలు ఎత్తుకుపోయారు

వెక్కు హత్యలతో సంబంధంకల 26 సంవత్సరాల ఆరిజాకార్మికుడు కోలానంకో ప్రాంతంలో హింసా చర్యలు కొనసాగిస్తున్నట్ల పోలీసులు చెప్పారు.

హౌరా జిలాలోని శిప్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 40 సంవత్సరాల ప్రాయంగల గురుతెలియని వ్యక్తి శవాన్ని నిన్న కనుగొన్నారు

24 పరగణాలు జిల్లాలోని జాదవ్‌పూర్‌లో ఒక సబ్-ఇన్స్‌పెక్టర్ శ్రీ బసుదేవ్ శంకర్‌దే ను నేటి ఉదయం ఎవరో పొడిచి చంపారు ఈ సందర్భంలో ఎవరినికూడా అరెస్టు చేయలేదు

బుర్వాన్‌లోని వారీగాం మొసాలాలో యాభై సంవత్సరాల ప్రాయంగల ఒక వ్యాపారి శ్రీ వంచనతపాల్, 22 సంవత్సరాల ఆయన కుమారుడు చిత్తరంజన్‌ను నిన్న రాత్రి ఎవరో చంపివేసారు

# మొరాకో రాజుపై హత్యాయత్న వైఫల్యం

(1వ పేజీ తరువాయి)

కేంద్రాన్ని తమ స్వాధీనంచేసుకొన గలిగారు.

తెల్లవారుజామున 4-10గంటల నుండి 5-15 గంటలవరకూ పదతుపాకుల పేలుడు రబాత్‌నగరంలోని వీధులలో వినిపిస్తూనే ఉంది

రాజధానిలో అత్యధిక సంఖ్యలో మంత్రులు నివసించే ప్రాంతాన్ని రవ్యస్ టాంకులతో చుట్టు ముట్టి చెట్ల క్రింద కాపలాకాస్తూ నిలుచున్నారు.

రాజభవనం వైపుకు దారితీసే బాటలు ప్రధాన ద్వారాలూ పూర్తిగా మూసివేశారు

మొత్తంగా పరిపాలనంతా రేడియో కేంద్రం సమీపంలోనే జరిగింది

తెల్లవారుజామున 5-15గంటల అనంతరం మరల రేడియో ప్రకటనలు ప్రారంభమయాయి "మొరాకోరాజు హసన్ సురక్షితంగా ఒక ప్రకటన చేస్తున్నారు."అని రేడియోలో వినివించింది

మొరాకోరాజు హసన్ నేటి ఉదయం 10నిమిషాలసేపు రేడియోలో ప్రసంగించారు

"మొరాకో ప్రజలు ప్రమాదం ఒక దుర్ఘటనకు పాక్షి దూరులై ఉన్నారు" అంటూ రాజు హసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు

"రాజభవన్ రక్షణాధికారి జనరల్ మహమ్మద్ మెదాగ్, సైనిక శిక్షణాలయం ప్రధానాధికారి లదితర సైనికాధికారులు మొత్తం పది మంది కంటె ఎక్కువగాలేని సైనికాధికారులు తన ఆస్థానోత్సవం జరుగుతున్న స్కైరేట్ భవనంపై నిన్న సాయంత్రం 7-15 గంటలకు దాడి చేశారనీ ఆ సమయంలో ఉత్సవానికి హాజరైన వారందరూ విందు భోజనం చేయటంలో నిమగ్నులై ఉన్నారనీ, మూడున్నర గంటలసేపు ఆ భవనంలో తీవ్రమైన యుద్ధం జరిగిందనీ రాజుహసన్ రేడియో వసంగంలో తెలియజేశారు

రాజు అంగరక్షకుడు అహ్మదు గల్వాయీ. మొరాకో విమానికదళం ప్రధానాధికారి జనరల్ ఎస్ మిశ్రీ, జనరల్ బాల్షిమెల్ తదితర అనేక అధికారులు మరణించారని ఆయనతెలియజేశారు

దాడి జరిపిన తిరుగుబాటు దారులు తనను రెండు గంటలసేపు ఆ భవనంలోని ఒక గదిలో బంధించారనీ, తర్వాత తన చేతిని తలపై పెట్టుకొనవలసిందిగా ఆజ్ఞాపించి బయటకు తీసుకొని వచ్చారనీ, ఇంతలో ఒక సైనికాధికారి తనవద్దకు వచ్చి తన వెంటరమ్మని ఆజ్ఞాపించాడనీ తానలా చేసిన వెంటనే ఆ అధికారి తనకు సైనిక పద్ధతిలో వందనంచేసి తన చేతిని ముద్దుపెట్టుకున్నాడనీ "మీరు నన్నిప్పుడు ఏం చేసుద్దారో నా కర్థంకావగలేదు" అని తాను అనగా ఆ అధికారి తన పై అధికారులు రాజాధికారాన్ని కూలదోయాలని కుట్ర పన్నిన విషయం తనకు తెలియవచ్చిన కారణంగా తాను సైనిక శిక్షణాలయం నుండి అక్కడకు వచ్చానని చెప్పాడని రాజు హసన్ రేడియో ప్రసంగంలో తెలియజేశారు.

తనను విడిపించిన అధికారిని చూడగానే తిరుగుబాటు దారులు తాము పోయామని అనుకున్నారనీ, సైనికులలోని అత్యధికభాగం రాజుకు విధేయులుగానే ఉన్నారని ఆ అధికారి తనకు తెలియజేశారనీ రాజుహసన్ చెప్పారు

"భగవంతుడు నమ్మల్ని రక్షించాడు ఆయనకు దన్యవాదాలు" అంటూ రాజు హసన్ తన రేడియో ప్రసంగాన్ని ముగించారు.

సైనిక తిరుగుబాటు దారులు జరిపిన ఈ రాజు హత్యా ప్రయత్నంలో మొత్తం 80 మంది మరణించారనీ, మరణించిన వారిలో టూరిజం మంత్రి మహమ్మద్ లమరీ, మాజీ రక్షణమంత్రి మౌలాల్ మహమ్మదీ మొదలయిన ప్రముఖులు ఉన్నారనీ దౌత్యప్రతినిధి మార్షల్ డూబెడోలు కూడా ఉన్నారనీ తెలియవచ్చింది

ఈ హత్యలు నిన్న రాత్రి 8-30 గంటల సమయంలోజరిగాయనీ, యుద్ధసన్నద్ధులై వచ్చిన సైనికులు ఈ హత్యలు గావించారు

ఈ ఉత్సవానికై వచ్చిన కాబినెట్ మంత్రులు మొరాకోనగర ప్రముఖులు, విదేశీయ దౌత్య ప్రతినిధులు దాడి చేసిన సైనికులలో దాదాపు రెండు గంటలసేపు పోరాడవలసి వచ్చిందనీ తెలుస్తోంది

ఈ సంఘటనలో గాయపడిన వారిలో రాజు హసన్ తమ్ముడు ప్రిన్స్ మౌలీ అబ్దుల్లా న్యాయశాఖ మంత్రి అహమ్మద్ లెస్ బౌచ్‌తా, సమాచారశాఖ మంత్రి అబ్దుల్ హఫీ మరియు దౌత్యప్రతినిధి క్యారాస్కోపో, పోలీస్ చీఫ్ ప్రతినిధి అమరిదియాసుల ఉన్నారు

మొరాకో ప్రధాన నగరమైన కాసాబ్లాంకా పరిస్థితి మాత్రం ప్రశాంతంగానే ఉంది

దేశంలోని విమానాశ్రయాలన్నింటినీ తాత్కాలికంగా మూసివేసినా ఉత్తర్వులు వారీ అయినాయి

మొత్తం 14 ఎందల మంది సైనికాధికారులు, వారిఅనుయాయులు ఈ రాజద్రోహానికి తలపడినట్లు తెలుస్తోంది

రాజు హసన్ రబాత్‌నుండి బయలుదేరి ప్రధాన రేడియో కేంద్రానికి హెలికాప్టర్ బేస్లా తిరుగుబాటులో పాలొన్న 14 వందల మంది సైనికులు మినహా మిగిలిన వారందరూ తన ప్రభుత్వానికి విధేయులై ఉన్నారని తెలియజేశారు

సైనిక శిక్షణాలయం డైరెక్టర్ ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించుట తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందనీ, ఈ సంఘటన కేవలం తనకు విస్మయాన్ని మాత్రం కలిగిస్తున్నదనీ ఆయన అన్నారు

తిరుగుబాటుదార్లలో రేడియో పదుకు ఉన్నదని వెలువడిన వార్తను గురించి వర్ణించగా ఆ విషయాన్ని కాదనబానికి వీలులేదని రాజు హసన్ సమాధాన మిచ్చారు

తిరుగుబాటుదారులు ఉత్సవంపై దాడి జరిగిన సందర్భంలోని వాతావరణం కేవలం యుద్ధరంగం మాదిరిగా వీధులతో నిండినట్లు అయిపోయిందనీ అయితే రాజు హసన్ మాత్రం కించిత్తుకూడా చలించకుండా ప్రశాంతంగానే ఉండిపోయినారనీ, తన ఆస్థాన సందర్శనంగా ఆటలపోటీలలో పాలొన్నవారికి రాజు హసన్ బహుమతులు అందజేయలోతూంగా ఈసంఘటన జరిగిందని అనియంటు హఫీజ్ ని చిక్ ప్రముఖ్యక తెలియజేశారు

నిన్న రాజు హసన్‌ను హత్యచేయాలని ఉద్దేశించి తిరుగుబాటును నిర్వహించిన సైనికాధికారులలో కొంత మందిని పిలుపించివేశారని మరి కొంతమందిని అరెస్టు చేశారని ఈ సంఘటనలో చనిపోయినవారిసంఖ్య వివరాలు అనగా, 80 మందికి గాయలు తగిలాయని పేర్కొంటూ మొరాకో ప్రభుత్వం ప్రకటించింది.

మొరాకో సమాచారశాఖ మంత్రి నేడొక ప్రకటనలోనూ తిరుగుబాటుదారులలో కొంత మంది వారినాయకులతోనూ లొంగిపోయారని సైనికశిబిరాలలో కొంతమందిని నిర్బంధించామనీ, మిగతా తిరుగుబాటు దారులు ఇంకా పట్టబడవలసి ప్రభుత్వం తన అధికారాన్ని తిరిగి పొందగలం చేసుకున్నదని తెలియజేశారు.

## జకర్తాలో కాల్పులేత

(1వ పేజీ తరువాయి)

సహాయంతో గోడ దూకి పారిపోవడానికి ప్రయత్నించగా లైటు అలారం మోగిందని, ఆసందర్భంలో కొంతమంది బార్డర్లు గల బృందం ఖైదీలను జాగ్రత్తచేయడానికై ప్రయత్నించారని, దురదృష్టవశాత్తు ఇద్దరు బార్డర్లు జైలు బయటినుండి వారిని చుట్టుముట్టారని శ్రీ సాజో వివరించారు.

అదేసమయంలో పారిపోతున్న బార్డర్లపై ఇవవ కమ్మీతో ఖైదీలు దాడి జరపగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

పరిస్థితి చేజారిపోవడంతో పారిపోతున్న ఖైదీలపై బార్డర్లు కాల్పులు జరపగా వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు జైలుగోడలు దాటి పారిపోవడానికై ఖైదీలు చేసిన యత్నం విఫలమైనది ప్రజల సహకారంతో బార్డర్లు పారిపోతున్న వారిని కిరోలిచారు గాయపడిన మరో ఏడుగురు కారీలు అస్వస్థతతో చేర్చగా వారిలో ఇద్దరు మృతి చెందారు

హెడ్ జైలర్ పరిస్థితి తీవ్రంగా ఉన్నది

అటెవూర్ ప్రత్యేక జైలులో 589మంది ఖైదీలున్నారు.

# తూర్పు జర్మనీలో ఒక సాధారణకుటుంబం

తూర్పు జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని ఉర్మచ్‌స్టాన్ ఏరియాలో జాసెక్ కుటుంబం నివసిస్తున్నారవనం దాలాపురాతనమైనది నగరంలో అత్యధిక జనాభా సాంద్రతగల పేటయైన ప్రెంజ్ లార్‌బర్గ్‌లో ఈ వీధి కలదు.

ప్రతి అంగుళం స్థలాన్ని స్వలాభానికి ఆర్జనకు దోపిడికి వినియోగించుకొన్న పెటుబడిదారీ వ్యవస్థనాటి ఈ గృహాలు ఆ తరువాత అవతరించిన సోషలిస్ను సమాజానికి మెదలో గుదిబండవలె తయారైనవి ఒక క్రమమనేది లేకుండా కనీసం గాలి వెలుతురూ లేకుండా ఉన్న నందులు గొందులు వీధులోకి పొచ్చుకొని వచ్చిన ఇళ్ళు వాటిలో గాని పెరడు గాని లేకుండా ఇరుకుగా ఇక్కడ ఇళ్లు నిర్మించారు ఈ ఇళ్లలో అధిక భాగం శిథిలమైన ఇళ్ళను కూలగొట్టారు మిగతా ఇళ్ళను పునర్నిర్మించారు

ఒకరోజు సాయంత్రం నేను హెల్మిట్ జాసెక్ ఇంటికి వెళ్ళగా ఆయన ఒక బల్ల వద్ద కూర్చొని చిత్రకళా వ్యాసంగంలో నిమగ్నులై ఉన్నారు చిత్రలేఖనం ఆయనకు అభిమాన పాత్రమైన కళ. ఆయన సృష్టించిన పెక్కు తైలవర్ణ చిత్రాలు, వాటర్ కలర్ చిత్రాలు, రేఖా చిత్రాలు అయిన గీచిన చిత్రాలు పెక్కు టోట్ల ప్రదర్శించారు

నా సహచరుడైన హెల్మిట్ జాసెక్ వయస్సు 28 సంవత్సరాలు రాయిస్టూలాకాయుడు కాకపోయినప్పటికి కుమ్మక్కయిన శరీరం మాత్రం కాదు, రచయితగా ఉన్నవృత్తిలో తాను ఇంకా ఆదిలోనే ఉన్నానని ఆయన చెబుతారు ఆయన భార్య శ్రీమతి ఇంగ్రిడ్ జాసెక్ వయస్సు 27 సంవత్సరాలు బక్కచిక్కలదగా హుషారుగా ఉంటుంది నేను ప్రవేశించే సరికి ఆమె తలవంచుకొని ఏదో పుస్తకం చదువుతూ నిమగ్నంగా ఉన్నారు. మన సత్వశాస్త్రానికి సంబంధించిన గ్రంథాలలోనే ఆమెకు చాలా ఇష్టం

బెర్లిన్‌లోని ఉర్మన్ స్టేట్ లైబ్రరీలో ఆమె పనిచేస్తారు కాబట్టి ఎగలు రోయా కూడా పుస్తకాలలోనే మునిగి ఉంటుంది మొదటో ఆమె ఉపాధ్యాయవృత్తి చేపట్టాలనుకున్నారు బోధనావద్దకు తుగురించి కథలను గురించి, చరిత్రనుగురించి అధ్యయనం చేసారు. కాని పుస్తకాలపై ఆమెకు గంభీరమైన దివరకు ఆమెను గ్రంథాలయానికి తెచ్చి వదలింది

దంపతులిద్దరూ దినమంతా కష్టపడి పనిచేసి అలసి సాయంత్రం ఆరుగంటలకు ఇల్లు చేరుకుంటారు. ఉదయం 6 గంటలకు వారి పాప్రభాత వవుతుంది అరనరకు కుటుంబమంతా కలసి ఒకే బల్లవద్ద కూర్చొని ఫలహారం చేస్తారు ఆయన కుటుంబం గురించి ఇంతవరకు చెప్పలేదు కదూ పదేళ్ళ జాసి బక్కపలచగా ఉంటాడు అలోచనలు ఏదో వెగిలోకి ముల్లో ఉన్నట్ల స్వాప్నికమైన చూపులు రెండేళ్ళ వయస్సుగల బెర్ పీర్డ్రరైనంతవరకు తండ్రిని నీడవలె వెన్నాడే జాసెక్ చిత్రీకరణం వారనరత్నంలో లభిస్తున్నదా అని తలిదండ్రులు ఆశ్చర్యపడుతున్నారు

ఏడు గంటలు కావస్తున్నదనగానే కుటుంబమంతా ఇంటికి తాళం వేసి ఒయ్ లేదుతారు ఐదేళ్ళ జాసిను తండ్రి జాసెక్ కిండర్ గార్టెన్‌లో వదలి తాను పనిచేసే రేడియో స్టేషన్ దిశగా బయల్దేరగా తల్లి రెండేళ్ళ బెర్‌ను వెంట పట్టుకొని అదే ప్రాంతంలో ఉన్న శిశువిహార్ (కెరెల్‌లో వదలి తాను పనిచేసే గ్రంథాలయానికి బయల్దేరుతారు ఈవిధంగా ఏడుముప్పావు కంటా దంపతులిద్దరు తమ తమ పనులలో నిమగ్నులైపోతారు

ఆమెచేసే పనిమీలో చూద్దాం. గ్రంథాలయంలో సభ్యులకు పుస్తకాలు ఇచ్చే విభాగంలో ఆమె పనిచేస్తారు లైబ్రరీ పని తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుంది అంతకు ముందు రోజున సభ్యులు వాపసు ఇచ్చిన పేర్లనుబట్టి గ్రంథాలనుతీసి అంతవరకు నర్దవెడతారు. పుస్తకాలు వాపసు తెప్పించడం పుస్తకాలను బాగుచేయడం, పాఠకులకు ఉత్తరాలు వ్రాయడం ఈ పనితొమ్మిది గంటల వరకు సాగుతుంది గ్రంథాలయ విధ్యను కొత్త అభ్యర్థులకు కొంతసేపు బోధిస్తారు

తన వృత్తి వారికి సంబంధించిన సంఘం అదేశాలు మేరకు సోవియట్ కన్సూల్ రన్నుపని చూసుకోవడంతో కొంత సమయము గడచిపోతుంది ఇట్టి పని ఉన్నప్పుడు పాఠకులు పొయి ంరామర్శించవస్తారు

సాయంత్రం ఐదు గంటలు కాగానే గృహస్థాన్యుడుగా బయలేరి దారిలో శిశువిహార్‌కు వెళ్ళి బర్‌ను తీసుకొని ఇల చేరుకునేలోగా మరో వైపు నుండి జాసెక్‌కూడా

జాసెక్‌ను వెంటపెట్టకొని ఇల్లు చేరుకుంటారు

సాయంత్రం ఆరున్నరకు ఒక బల్లవద్ద కూర్చొని అందరూకలసి కలబాసాగా బల్ల పీడదున్న బాలుగుతీర వంటకాల మృష్టాన్నాన్ని దుడుసారు నెలకు మూడువందల మార్కుల వరకు అంటే ఐదు వందల అరవై రూపాయలవరకు భోజనానికి ఖర్చవుతాయి

ఈ ఇద్దరు దంపతులు మధ్యాహ్నం భోజనం తాము పనిచేసే ఆఫీసులలోనే చేస్తారు ఈ విధ్యాహ్న భోజనానికు నెలమొత్తంమీద 75 రూపాయల వరకు ఖర్చవుతాయి వారిద్దరూ కలసి నెలకు 2 175 రూపాయలు ఆర్జిస్తారు 112 రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తారు 48 రూపాయల వరకు బస్సు ఖర్చు అవుతాయి. జాసెక్ కిండర్‌గార్టన్ ఖర్చు 21 రూపాయలు. ఈత కొలనులో ఈత నేర్చుకోవడానికి ఫీజు 29 రూపాయలు రెండవ విభాగం బర్ట్‌ను శిశువిహార్ (కెరెల్ లో ఉంచడానికి 10 రూపాయలు చెల్లిస్తారు

జాసెక్ నివసిస్తున్న భవనానికి వంట గ్యాసు సరఫరా లేదు వారు వినియోగిస్తున్న విద్యుత్తుకికి 48క్ రూపాయలు చెలిస్తారు.

ఇద్దరు వేతనాలలో అధిక భాగం వీటన్నింటికై ఖర్చయినా పుస్తకాలు కొనడానికి, వస్త్రాలు కొనడానికి చిత్ర లేఖన సామగ్రి కొనడానికి విహారానికి కొంత డబ్బు మిగులుతుంది ఇంట్లో టెలివిజన్ సెట్ ఉన్నప్పటికి పెక్కుకనీసంఅవసరాలైన బట్టలు ఉతికే యంత్రం రిఫ్రిజిరేటర్ వంటి వాటినికి యంత్రసామగ్రి వారి ఇంటిలో లేదు తూర్పుజర్మనీలో నాలుగు వందలకుటుంబాలలో యాభై కుటుంబాలకు బట్టలుఉతికే యంత్రాలు 70 కుటుంబాలకు టెలివిజన్ సెట్లు కలవు

వీటిలు ఇంకా చాలా చిన్నవారు కాబట్టి సాయంకాలం షికారుకు వెళ్ళడం అరుదు టెలివిజన్‌యే వారికి ప్రధాన కాలక్షేప సాధనం అయితే వారు అంతటితో చేసరి పెట్టుకుంటారు అని భావించరాదు అప్పుడప్పుడు సినిమాకు పోతూఉంటారు శని ఆదివారాలు పక్కన్న ఉన్న హోటలు గడుపుతారు

—ఎడ్వర్డ్ రీచ్

## పాక్ సైనికుల దారుణకృత్యాలు

లండన్ సన్‌డే టైమ్స్ పత్రిక వెల్లడి

లండన్ జూలై 11 (రాయిటర్)

సన్‌డే టైమ్స్‌వార్తాపత్రిక తూర్పుబెంగాల్‌లో పాకిస్తాన్ సైన్యం శాంతిసాధన పేరుతో జరుపుతున్న దారుణకృత్యాలను ప్రచురించింది

పాక్ సైన్యం జరుపుతున్న దారుణాలపై ఈ పత్రిక విలేకరి మార్టిన్ వీలర్ వ్రాసిన వ్యాసాన్ని పూర్తిపేజీలో ప్రచురించినది. తూర్పు బెంగాల్‌లో ప్రాంతంనిర్వాసితులు ఏర్పడినవని పాకిస్తాన్ పాలకులుచేసున్న ప్రకటనలో ఏమాత్రం సత్యంలేదని ఈ పత్రిక వ్రాసినది.

గనత్యాసంలో తూర్పుపాకిస్తాన్‌లో పరిస్థితులు ఎంతమోరంగా హృదయవిదారకంగా ఉన్నాయో నేలివర్ణించారు పాక్ పాలకులు ప్రజలను పూర్తిగా అణచివేశారని వెళ్ళిపోయిన కాందిశీకులు తిరిగిరావడం క్షేమమని ఆయన అలి పాయపడినారు పాకిస్తాన్ సైనికులు విచక్షణారహితంగా హిందువులను ముసలీంను కాల్చివేసారని దేశం వదలివెళ్లిన కాందిశీకులను ఆహ్వానించడానికై పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పరచిన ఒకశిబిరానికివెళ్ళగా అక్కడ ఐదుకుక్కలు మినహా ఏమీకన్పించలేదని గ్రామాలలోఉన్న ముసలింలకు సైనికులు తిరుగుబాటుదార్లను దుండగులను కనిపెట్టవనిని అప్పగించారని ఒక కాందిశీక శిబిరాన్ని ఇద్దరు రజాకార్లు రైఫిళ్ళతో కావలా కాస్తుండగా తానుచూడాలని ఈ విలేకరి వ్రాశారు

## ముక్తిఫౌజ్ విజృంభణ

(1వ పేజీ తరువాయి)

ఉస్మాన్ తలిపారు

నత్కిరలో మ్రారోడ్ పై గెరిల్లాలు పాతిన మందుగనులవల్ల రెండు సైనికజీపులు ఒక టక్కు ధ్వంసమైనాయి ముక్తిఫౌజ్‌వారు ఈనెల 6వ తేదీన ఎన్నులియావద్ద ఒక బిడ్డిని మరమ్మతుచేస్తున్న పాకిస్తాన్ సైనికఇంజనీరును 60మంది పనివారలను నిర్బంధించారు ఖ్యామ్‌పూర్‌వద్ద ముక్తిఫౌజ్ ఒక పాకిస్తానీ ట్రక్కును పట్టుకున్నది. ముక్తిఫౌజ్ సైనికులు ఒక యూనియన్ కౌన్స

# ఫలపరిశోధనలో సాధించిన ప్రగతి

న్యూఢిల్లీ, జూలై 11

భారతదేశములోని వివిధ కాలములో నేలకు తగిన వాతావరణ పరిస్థితులకు అనువుగా ఆరోగ్యకరమైన పరిపక్వమైన పండ్లు దేశ వ్యాప్తముగా లభిస్తాయి. ఈ విషయములో మనదేశములో పెంచబడిన దేశములు ప్రపంచపు మేత మలోనే చాలా తక్కువగా వున్నాయని చెప్పవచ్చును వీటిలో మామిడి నారింజ అరటిరకముల అభివృద్ధిగా మనదేశములోనే అభివృద్ధి పెరుగుతూన్నట్లు తలపుంది కొన్ని ఇతరరకముల పండ్లాతులు విదేశముల నుండి దిగుమతి చేయబడినవి

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభములో మనదేశములో సుమారు పండ్ల ఎకరములలో పండ్ల తోటలు వుండేవి అటుతరువాత అమలుపరచబడిన మూడు ప్రణాళికల కాలములో ఇది బాగాపెరిగి 5 లక్షల హెక్టారులకు చేరింది ప్రస్తుతము 8 లక్షలకు పండ్లతోటలు పెంచబడుతున్నాయి పండ్ల తోటలసాగు విస్తీర్ణము పెరిగినకొలది వాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసిన అవసరముకూడా ఎక్కువైనది ఈ మొక్కలకు ఏ పాళ్ళలో, ఏ ఎరువులను ఉపయోగించాలో ఎన్నిరోజుల కొక పర్యాయము నీరుపెట్టాలో, కీడును తెగుళ్ళను ఏ విధముగా అరికట్టాలో తగిన సూచనలను రైతులకు ఇవ్వవలసిన బాధ్యతకు శాస్త్రజ్ఞులైన ఉన్నది

ఆ రోజులలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అని పిలువబడే నేటి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ వివిధ రాష్ట్రములలో ఫలపరిశోధనపై 1929లో మొట్టమొదటిపరిగణనలోకి తీసుకొంది ఆ రోజుల్లో ఈబాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వములపైనే వుండేది అప్పటికే మద్రాస్, బొంబాయి బీహార్ ఉత్తర ప్రదేశ్, పంజాబులలో ఈరంగములో చెప్పుకోదగిన ప్రగతి సాధించబడినది మామిడి మొక్కలపై బొంబాయిలో 'బరన్' అను శాస్త్రజ్ఞుడు, నిమ్మ, నారింజలపై పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రములో బౌస్అను శాస్త్రజ్ఞుడు గణనీయమైన పరిశోధనలు కొనసాగించారు

1929 నుండి 1954 వరకూ వివిధ రాష్ట్రములలో ఆయా ప్రాంతముల పండ్ల వృక్షములపై పరిశోధనవివిధమైన భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు ఆర్థిక సహాయముతో తీవ్రముగా జరిగిన పరిశోధన ప్రగతి సాధించబడినది. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో పరిశోధన విషయంలో ఒక క్రమపద్ధతిని పరిశోధన వివిధ రాష్ట్రములలో జారీయేత్తన కొనసాగింది మనదేశములోని వివిధ జాతి వరణ పరిస్థితులకు, నేలస్వభావమునకు తగినట్లుపండే వివిధ రకముల వృక్షములపై పరిశోధన కొనసాగించుటకు మధ్యప్రదేశ్ (హైదరాబాద్) (పంజాబ్) కాశ్మీరుచి అస్సామ్) పూనా (మహారాష్ట్ర) కోయంబుడు (ఆంధ్రప్రదేశ్) జబల్పూర్ (మధ్యప్రదేశ్) బెహరాన్పూర్ (ఉత్తర ప్రదేశ్) సబోర్ (త్రిపుర) లో పాంతీయ పరిశోధనా కేంద్రములు నెలకొల్పబడినవి ఎతి పాంతీయ కేంద్రము కింద ఆయా పాంతములలో మామిడి విశేషముగా పెరిగే ఫలవృక్షములపై పరిశోధన కొనసాగించుటకు ఉపకేంద్రములు నెలకొల్పబడినవి ఈప్రాంతీయ కేంద్రములో జరిగిన పరిశోధనా ఫలితాలను

భారతవ్యవసాయ పరిశోధనా పరిషత్ సమన్వయాత్మకతతో బాధ్యతవహించింది అందుకుగా దేశవ్యాప్తముగా పాధాన్యత వహించే కొన్ని సమన్వయాత్మక పథకాలను తాత్కాలిక ప్రాతిపదికపై భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు కూడా మంజూరుచేశారు ఈ పథకములలో ఇవి 1) సమ్మ దిల్బాగాన మొక్కల వుత్పత్తి పరుపు తయారు 2 ఉద్యానకృషిలో మొక్కల పెరుగుదలకు సహాయకారిగా వుండే పదార్థములపై పరిశోధన. 3) ఉల్లిగడ్డ వంటను అభివృద్ధిపరచే మార్గములు 4) అరటితోట అభివృద్ధికి అనుసరించవలసిన పద్ధతులు

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో ఉద్యానకృషిలో మౌలికమైన సమస్యలపై పరిశోధన కొనసాగించుటకు ఒకవిభాగము నెలకొల్పబడినది ఈ విభాగములో ఉద్యానకృషిలో ఎమ్ ఎస్ సి పి హెచ్‌డి స్థాయిలో పోస్టుగ్రాడ్యుయేట్ పదార్థోధన చేయుటకు తగిన ఏర్పాటు చేయబడినది మేలిరకపు వంగడములను జాతులను సృష్టించుటకు ఉపయోగపడే గామారేయేషన్ పద్ధతులు కూడా వెలకొల్పబడినవి

మూడవ ప్రణాళిక కాలములో భారత ప్రభుత్వము ప్రాంతీయ పరిశోధనా కేంద్రములను ఆయా రాష్ట్ర ప్రభుత్వములకు ఒప్పగించింది అయినా ఫలపరిశోధనలో ఎదుర్కొంటున్న వివిధసమస్యల నమనరించి ప్రభుత్వము ఫలపరిశోధన విషయములో వివిధ రాష్ట్రములకు సాంకేతిక సహాయము పరిశోధనల సరళపరా చేయుటకు ఏర్పాటుచేసింది ప్రభుత్వము ప్రారంభించిన ఈ పథకము ఫలోత్పత్తి ప్రణాళికము భారత వ్యవసాయ పరిశోధనా

పరిషత్తు ఆధ్వర్యమున పైపూపులలోని మూడవ మట్టిలో మొట్టమొదటిబహుద్యానకృషి సంస్థనుస్థాపించబడుతూంది ఈసంస్థలో దక్షిణ భారత దేశములోని వివిధ పంటలపై పరిశోధనా ఫలితములు ఈ సంస్థ అధ్వర్యమున సమన్వయము చేయబడి ఈ రంగమున ప్రశంసనీయమైన ప్రగతి సాధించబడగలదని ఆశించ వచ్చును

(ఐ సి ఎ. ఆర్)



బ్రహ్మకాలేజి విద్యార్థి సంఘంవిద్యాపర్యటన బృందం ఢిల్లీలో రాష్ట్రపతి వి వి గిరిని కలుసుకున్నప్పటి దృశ్యం (ఎడమనుండి కుడికి) శ్రీయుతులు కాంతిలాల్ షా. ఎ శ్రీనివాసరావు, ఎన్. వి కృష్ణారావు [లెక్చరర్] రాష్ట్రపతి వి వి. గిరి, సి హెచ్ మోహన్‌రావు వీరకుమార్, కమల్ సింగ్

# ప్రావిడెంట్ ఫండ్, బోనస్ చట్టాలు గుమాస్తాలకు వర్తింపునకై విజ్ఞప్తి

వరంగల్ జూలై 11

జిల్లాలో వరంగల్ బట్టల దుకాణాల గుమస్తాల సంఘం అధ్యక్షుడు శ్రీ మడిపెల్లి కొమురెల్లి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ నంజీవరెడ్డిని హైదరాబాద్‌లో స్వయముగా కలుసుకొని క్రింది కోరికలు గల విజ్ఞాపన పత్రమును వారికి అందచేసినారు

1 ప్రావిడెంట్ ఫండ్. ప్రావిడెంట్ ఫండ్ స్కీమును పారిశ్రామిక సంస్థలకు మరియుతదితర వ్యాపారసంస్థలకు అమలు పరచినారు కాని ఒట్టల తదితర దుకాణముల గుమస్తాలకు అమలుపరచలేనందున దేశంలోని లక్షలాది గుమస్తాలకు దీనివలన అన్యాయము జరుగుచున్నది గుమస్తాలకు కూడా ప్రావిడెంట్ ఫండ్ వర్తించునట్లు శాసనాల ద్వారా అమలు జరిపించవలసి యున్నది.

2 నర్సీను ఫండ్: పాస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారమునకు గుమస్తాలకు గాట్యుటీ ప్రస్తుతము సంవత్సరమునకు 15 దినముల జీతము మాత్రమే లభించుచున్నది సంవత్సరమునకు 16 దినముల జీతమునకు బదులుగా 30 దినములు (ఒక నెల) ప్రమాణమునకు చట్టము ద్వారా అమలు పరచవలసి యున్నది

3 కనీసవేతనము: రాష్ట్రప్రభుత్వము తమ కార్మిక సంక్షేమం దృష్ట్యా ఇతర కార్మికులకు ఇస్తున్న కనీస వేతనమును అన్ని దుకాణముల గుమస్తాలకు వర్తించునట్లు ప్రభుత్వము చట్టము ప్రకారము అమలు పరచవలసియున్నది

4 జిల్లా లేబరుకోర్టుల నియామకం:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యనగరములలోమరియు పరిసర ప్రాంతములలో బాగా విస్తరించియున్న వివిధ సంస్థలలో లక్షల సంఖ్యలో పనిచేయుచున్న గుమాస్తాలకు సంబంధించిన అన్ని వివాదములను పరిష్కారం చేయుటకు జిల్లా లేబరుకోర్టులను ఏర్పాటు చేసి మరియు చట్టమునకులిన్నముగా ప్రవర్తించువారిపై ఎప్పటికప్పుడు శిక్షలువిధించుటకున్నూ మరియు చట్టాన్ని సరిగా అమలుజరుపుటకున్నూ (మోజైల్ కోర్టులు) సంబంధిత న్యాయస్థానములను నియమించి అన్ని సంస్థలకు మధ్య దుకాణముల గుమస్తాలకు న్యాయము లేకార్చవలసి యున్నది

5 బోనస్ - అన్ని కార్మికసంస్థలలో పని చేయుచున్నవారలకు బోనస్‌పథకము ప్రకారము బోనస్‌లు లభించుచున్నవి కాని దుకాణములలోపనిచేయుచున్న గుమాస్తాలకు ఎలాంటి ఇతర సదుపాయములు లేవు బోనస్‌కూడా లభించుటలేదు కాబట్టి దుకాణములలో పనిచేయుచున్న గుమాస్తాలందరికి బోనస్‌చట్టము వర్తించుటకుగాను యజమానులనుండి నిర్బంధముగా బోనస్ పొందుటకు చట్టముద్వారా అవకాశము కల్పించవలసి యున్నది

6 నియమిత పనివేళలు:- దుకాణము యజమానులు గుమాస్తాలతో గం॥ 12పని తీసుకొనుచున్నందున విశ్రాంతిలేక గుమాస్తాలు అనారోగ్య బాధలకు గురియగుచున్నారు. ప్రభుత్వవారు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం గుమాస్తాలకు 8గం॥లు పని కాలము నిర్ణయించినప్పటికి ప్రస్తుతము పనిచేయు గంటలు యథాపూర్వకంగానే ఉంటున్నాయి. కాబట్టి కార్మికశాఖ అధికారులు శాసనము మేరకు శ్రద్ధతూపి ఈ పనివేళల నియమం సరిగా అమలు జరుగునట్లు తగు చర్యలు తీసుకొనవలసి యున్నది.

7. గృహములు: దుకాణములలో పని చేయుచున్న కాలమంతి గుమస్తాలకు తక్కువ రాబడివల్ల స్వంత గృహములు లేక బాల బాధలకు గురియగుచున్నారు కొన్ని సంస్థల ఉద్యోగులకు, కార్మికులకు గృహనిర్మాణ పథకము క్రింద కాలనీల ఏర్పాటుచేసిన మాదిరిగా ప్రభుత్వము వారి దుకాణముల గుమస్తాలకు కూడా గృహ నిర్మాణ పథకముక్రింద తక్కువ ఖరీదు గల గృహ నిర్మాణములు (కాలనీల) ఏర్పాటు చేయించి సహాయపడవలసి యున్నది

8 నిష్ట పరిహారములు: దుకాణముల పనులగూర్చి ఇతర్ర గామాలకు (టూరింగ్ పని) గుమస్తాలకు ప్రమాదములు లేక ఇతర ప్రాణాపాయములకు గురియైన వారికి నష్ట పరిహారములు ఇతర సంస్థలలో పనిచేయుచున్నవారికి లభించుచున్న విధముగా యజమానుల నుండి ఇప్పించుటకు చట్ట రూపకముగా అవకాశములు కల్పించవలసి యున్నది

9 ఆరోగ్య బీమా పథకం: ఆరోగ్య బీమా (ఇ ఎస్ ఐ) పథకాన్ని ఇంతవరకు గుమస్తాలకు విస్తరింప చేయలేదు వారి వారి యొక్క జైనందిన జీవితములు ఆర్థిక లోపములవల్ల తరుచుగా అనేక బాధలకు గురియగుచున్నవి అందువల్ల ఈ (ఇ ఎస్ ఐ) స్కీమును మన సహకారులకు వర్తింప చేసిన రీతిగానే అన్ని దుకాణముల గుమస్తాలకు వర్తింప చేయవలసియున్నది

10. పరిశీలక కమిటీ:- ఉద్యోగుల సంక్షేమ దృష్ట్యా దుకాణముల చట్టము వారియు దాని నిబంధనలను అమలు పరచుటకు ఇతర రాష్ట్రములలో అనుసరించుచున్న పద్ధతులను విధానములను పరిశీలించుటకు కార్మికశాఖ ఉద్యోగుల మరియు యజమానుల ప్రతినిధులు అధ్యర్థమన సంఘము ఏర్పాటు చేసి పరస్పర విభేదాలు పరిశీలించుటకై పరిశీలక కమిటీలు ఏర్పాటు చేయవలసియున్నది

# బెంగుళూరుపద్ద పనిముట్లు ఫ్యాక్టరీ

## డెన్మార్క్ సహకారంతో ఏర్పాటు

న్యూఢిల్లీ జూలై 11

డెన్మార్క్‌సహకారంతో బెంగుళూరులో స్వతంత్రపరిశ్రమలలో ఉపయోగపడే పనిముట్లు అర్థకాలు. పనిముట్లు తయారుచేసే ఒక కేంద్రాన్ని నెలకొల్పాలని భారత- డెన్మార్క్ దేశ ప్రభుత్వాలు నిర్ణయించాయి. అక్కడ ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

పనిముట్లు తయారు చేయడానికి ఒక కర్మాగారాన్ని నెలకొల్పడానికి తద్వారా చిన్నతరహా పారిశ్రమలను అభివృద్ధి చేయడమే ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశం పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ పర్యవేక్షణక్రింద మద్రాసు చిన్నతరహా పరిశ్రమల సంస్థ ఈ పథకాన్ని నిర్వహిస్తుంది

భారతదేశంలో లభ్యంకాని రూ. 71 లక్షల 50 వేలు ఖరీదుచేసే పరికరాలు డెన్మార్క్ అందజేసింది అయిదుగురు డేనిష్ సాంకేతిక నిపుణులను భారత దేశానికి పంపించడం కాకుండా ఈ పథకం క్రింద భారతీయ నిపుణులకు డెన్మార్క్‌లో శిక్షణ సౌకర్యాలను కూడా కల్పిస్తారు

ఈ పథకం నిర్వహణకయ్యే ఖర్చులను దాంచడమే కాకుండా ఇలాంటి భవనాను భారతీయులిస్తుందనీ మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నమ్మకంగా ఉంది ఈ పథకం ఉపయోగాలు కింద పైమూరు రాష్ట్రాలు రూ. 15 లక్షల రూపాయలు ఖర్చుపెడుతుంది ఈ ఖర్చులు ఇందులో ఉండవు ఎక్కువగా అమలులో ఉంటుంది

ఈ ఒప్పందం డెన్మార్క్ పరిపాలన డెన్మార్క్ రాయబారి శ్రీ హెచ్ పి ఫ్లింగ్ భారత దేశం తరపున ఆర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎమ్ ఎస్ జి శాస్త్రి సంతకాలు చేశారు.

# బద్రుకాకాలజీ విద్యార్థుల బృందం చారిత్రాత్మక ప్రదేశాల సందర్శన

హైదరాబాద్, జూలై 11

నగరంలోని బద్రుకా కాలేజి విద్యార్థులు నిలి పంది ఇదివరకు కళాశాల అధ్యక్షుడు శ్రీ ఎన్. వి కృష్ణారావు నాయకత్వంలో ఆగ్రా, ఢిల్లీలోని చారిత్రాత్మక స్థలాలను బ్రాకా సంగతిదామ్ విలాయ్ తక్కు కర్మాగారం. కోరమాండల్ పెర్టిలైజర్స్ కాకెక్స్ రిఫైనరీస్ హిందూస్థాన్ పిపి బిల్డింగ్ యార్డ్‌వంటి పారిశ్రామిక కేంద్రాలనూ శ్రీనగర్ వంటి నగరాలనుండి ఉదేశాలను అను విద్యా పర్యటనలో సందర్శించింది ఇదివరలనే తిరిగి వచ్చారు

# నల్లమందు నిల్వ చేసినందుకు రెండేళ్ళశిక్ష

న్యూఢిల్లీ, జూలై 11

కేంద్ర నేరంపరిశోధక సంస్థ జరిపిన దర్యాప్తు ఫలితంగా రు 51 వేల విలువగల రకిలో గ్రాముల నల్లమందు అక్రమంగా నిలువ చేసుకున్నందుకు తోడ్ పూర్ సమీపంలోని రతనాథ గ్రామానికి చెందిన దౌలత్‌రామ్‌అనే వ్యక్తికి జైపూర్ లోని ప్రత్యేక మాజిస్ట్రేటు రెండుసంవత్సరాల కఠిన జైలు శిక్ష, రూ. 2 వేల జుర్మానా విధించారు

# పావిడెంట్ ఫండ్, బోనస్ చట్టాలు గుమాస్తాలకు వర్తింపునకై విజ్ఞప్తి

వరంగల్ జూలై 11

జిల్లాలో వరంగల్ బట్టల దుకాణాల గుమస్తాల సంఘం అధ్యక్షుడు శ్రీ మడిపెల్లి కొమురెల్లి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ నంజీవరెడ్డిని హైదరాబాద్‌లో స్వయముగా కలుసుకొని క్రింది కోరికలు గల విజ్ఞాపన పత్రమును వారికి అందచేసినారు

1 ప్రావిడెంట్ ఫండ్. ప్రావిడెంట్ ఫండ్ స్కీమును పారిశ్రామిక సంస్థలకు మరియుతదితర వ్యాపారసంస్థలకు అమలు పరచినారు కాని ఒట్టల తదితర దుకాణముల గుమస్తాలకు అమలుపరచలేనందున దేశంలోని లక్షలాది గుమస్తాలకు దీనివలన అన్యాయము జరుగుచున్నది గుమస్తాలకు కూడా ప్రావిడెంట్ ఫండ్ వర్తించునట్లు శాసనాల ద్వారా అమలు జరిపించవలసి యున్నది.

2 నర్సీను ఫండ్: పాస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారమునకు గుమస్తాలకు గాట్యుటీ ప్రస్తుతము సంవత్సరమునకు 15 దినముల జీతము మాత్రమే లభించుచున్నది సంవత్సరమునకు 16 దినముల జీతమునకు బదులుగా 30 దినములు (ఒక నెల) ప్రమాణమునకు చట్టము ద్వారా అమలు పరచవలసి యున్నది

3 కనీసవేతనము: రాష్ట్రప్రభుత్వము తమ కార్మిక సంక్షేమం దృష్ట్యా ఇతర కార్మికులకు ఇస్తున్న కనీస వేతనమును అన్ని దుకాణముల గుమస్తాలకు వర్తించునట్లు ప్రభుత్వము చట్టము ప్రకారము అమలు పరచవలసియున్నది

4 జిల్లా లేబరుకోర్టుల నియామకం:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యనగరములలోమరియు పరిసర ప్రాంతములలో బాగా విస్తరించియున్న వివిధ సంస్థలలో లక్షల సంఖ్యలో పనిచేయుచున్న గుమాస్తాలకు సంబంధించిన అన్ని వివాదములను పరిష్కారం చేయుటకు జిల్లా లేబరుకోర్టులను ఏర్పాటు చేసి మరియు చట్టమునకులిన్నముగా ప్రవర్తించువారిపై ఎప్పటికప్పుడు శిక్షలువిధించుటకున్నూ మరియు చట్టాన్ని సరిగా అమలుజరుపుటకున్నూ (మోజైల్ కోర్టులు) సంబంధిత న్యాయస్థానములను నియమించి అన్ని సంస్థలకు మధ్య దుకాణముల గుమస్తాలకు న్యాయము లేకార్చవలసి యున్నది

5 బోనస్ - అన్ని కార్మికసంస్థలలో పని చేయుచున్నవారలకు బోనస్‌పథకము ప్రకారము బోనస్‌లు లభించుచున్నవి కాని దుకాణములలోపనిచేయుచున్న గుమాస్తాలకు ఎలాంటి ఇతర సదుపాయములు లేవు బోనస్‌కూడా లభించుటలేదు కాబట్టి దుకాణములలో పనిచేయుచున్న గుమాస్తాలందరికి బోనస్‌చట్టము వర్తించుటకుగాను యజమానులనుండి నిర్బంధముగా బోనస్ పొందుటకు చట్టముద్వారా అవకాశము కల్పించవలసి యున్నది

6 నియమిత పనివేళలు:- దుకాణము యజమానులు గుమాస్తాలతో గం॥ 12పని తీసుకొనుచున్నందున విశ్రాంతిలేక గుమాస్తాలు అనారోగ్య బాధలకు గురియగుచున్నారు. ప్రభుత్వవారు షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం గుమాస్తాలకు 8గం॥లు పని కాలము నిర్ణయించినప్పటికి ప్రస్తుతము పనిచేయు గంటలు యథాపూర్వకంగానే ఉంటున్నాయి. కాబట్టి కార్మికశాఖ అధికారులు శాసనము మేరకు శ్రద్ధతూపి ఈ పనివేళల నియమం సరిగా అమలు జరుగునట్లు తగు చర్యలు తీసుకొనవలసి యున్నది.

7. గృహములు: దుకాణములలో పని చేయుచున్న కాలమంతి గుమస్తాలకు తక్కువ రాబడివల్ల స్వంత గృహములు లేక బాల బాధలకు గురియగుచున్నారు కొన్ని సంస్థల ఉద్యోగులకు, కార్మికులకు గృహనిర్మాణ పథకము క్రింద కాలనీల ఏర్పాటుచేసిన మాదిరిగా ప్రభుత్వము వారి దుకాణముల గుమస్తాలకు కూడా గృహ నిర్మాణ పథకముక్రింద తక్కువ ఖరీదు గల గృహ నిర్మాణములు (కాలనీలు) ఏర్పాటు చేయించి సహాయపడవలసి యున్నది

8 నష్ట పరిహారములు: దుకాణముల పనులగూర్చి ఇతర్ర గామాలకు (టూరింగ్ పని) గుమస్తాలకు ప్రమాదములు లేక ఇతర ప్రాణాపాయములకు గురియైన వారికి నష్ట పరిహారములు ఇతర సంస్థలలో పనిచేయుచున్నవారికి లభించుచున్న విధముగా యజమానుల నుండి ఇప్పించుటకు చట్ట రూపకముగా అవకాశములు కల్పించవలసి యున్నది

9 ఆరోగ్య బీమా పథకం: ఆరోగ్య బీమా (ఇ ఎస్ ఐ) పథకాన్ని ఇంతవరకు గుమస్తాలకు విస్తరింప చేయలేదు వారి వారి యొక్క జైనందిన జీవితములు ఆర్థిక లోపములవల్ల తరుచుగా అనేక బాధలకు గురియగుచున్నవి అందువల్ల ఈ (ఇ ఎస్ ఐ) స్కీమును మన సహకారులకు వర్తింప చేసిన రీతిగానే అన్ని దుకాణముల గుమస్తాలకు వర్తింప చేయవలసియున్నది

10. పరిశీలక కమిటీ:- ఉద్యోగుల సంక్షేమ దృష్ట్యా దుకాణముల చట్టము వారియు దాని నిబంధనలను అమలు పరచుటకు ఇతర రాష్ట్రములలో అనుసరించుచున్న పద్ధతులను విధానములను పరిశీలించుటకు కార్మికశాఖ ఉద్యోగుల మరియు యజమానుల ప్రతినిధులు అధ్యర్థమన సంఘము ఏర్పాటు చేసి పరస్పర విభేదాలు పరిశీలించుటకై పరిశీలక కమిటీలు ఏర్పాటు చేయవలసియున్నది

# కల్వరాల్‌లో 5గదుల పాఠశాల భవనానికి శంకుస్థాపనోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ జూలై 11

కామారెడ్డి పంచాయతీ సమితికి చెందిన కల్వరాల్ గ్రామంలో 2వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఐదుగదుల పాఠశాల భవనానికి ఇటీవల జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె రెడ్డి పాండోత్సవం చేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కామారెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ కె రాజిరెడ్డి అధ్యక్షత వహించారు

గ్రామంలోనికి ఆర్ టి సి బస్సులు రావడానికి అనుకూలంగా రోడ్డు మరమ్మతుల ఏర్పాటుకై శ్రీ కె కె రెడ్డి తమ ప్రసంగంలో హామీ ఇచ్చారు హరిజనులకు గృహనిర్మాణాల రెవెన్యూ ద్వారా హరిజనులకు గృహనిర్మాణాలను ప్రభుత్వం కలిస్తున్న పనులను నిధి యోగ పరచుతోందని శ్రీ కె కె రెడ్డి హరిజనులకు సలహా చెప్పారు

# గృహ నిర్మాణ సమితి కేంద్ర ఉద్యోగులకు ఋణాలు

న్యూఢిల్లీ జూలై 11

1971 జూన్ మాసంలో కేంద్ర గృహ నిర్మాణ వ్యవహారాల శాఖ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గృహనిర్మాణ కల్పించేందుకు గాను ఋణాలు ఇచ్చే పథకంక్రింద 615 దరఖాస్తులను ఆమోదించింది గృహాలు నిర్మించేందుకు విస్తరణకు స్థలాలు, ఇళ్లను కొనుగోలు నిమిత్తం ఈ ఋణాలు మంజూరు చేశారు

కోటి 61 వేల మేరకు ఇలా ఋణాలు ఇవ్వడం జరిగింది

# అవినీతి నేరారోపణపై పోస్టుమాస్టర్‌కు శిక్ష

న్యూఢిల్లీ, జూలై 11

ఒక బాకాదారు లెక్కలో జమకట్టవలసిన రెండువేల రూపాయలు దుర్వినియోగపరిచినందుకు గాను ఒక పోస్టుమాస్టరుకు 6 ఏళ్ళపాటు కఠిన జైలుశిక్ష విధించారు ఈకేసును కేంద్ర నేరపరిశోధన శాఖవారు దర్యాప్తు చేశారు

ఉత్తర ప్రదేశ్‌లోని ఐ సి జిల్లాకుచెందిన బ్రిటిష్ బ్రాంచ్ తపాలా కార్యాలయ పోస్టుమాస్టరు శ్రీ ఎస్ ఎస్ శర్మ రెండు వేల రూపాయలు తీసుకొని బాకాదారు పుస్తకంలో ఆ మొత్తాన్ని జమ కట్టినట్లు నంతకంచేసి తపాలా ముద్రవేసి తపాలా రికార్డులలో జమకట్టకుండా దుర్వినియోగ పరిచాడని కేంద్ర నేరపరిశోధన శాఖవారి దర్యాప్తువల్ల వెల్లడయింది

ఈవిధంగా ఆమొత్తాన్ని దుర్వినియోగపరిచినందుకు లక్నోకు చెందిన ప్రత్యేక న్యాయాధీశుడు ఆ పోస్టుమాస్టరుకు 6 ఏళ్ళ కఠిన జైలుశిక్ష విధించాడు

# చౌదరపల్లి ఆలయంలో శత రుద్రాభిషేక మహోత్సవం

సిద్దిపేట, జూలై 11

చౌదరపల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి దేవాలయంతో ఈనెల 26వ తేదీ ఉదయం శత రుద్రాభిషేక మహోత్సవం జరుగుతుంది

ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ దేవికి సహస్రనామ కుంకుమార్చనల శ్రీ వీరభద్రస్వామివారికి పట్టాభిషేకము, మొదలగు ఉత్సవ కార్యక్రమములు జరుగుతాయనీ, భక్తులు ఈ మహోత్సవాలలో పాల్గొని స్వామివారిని సేవించి, తీర్థప్రసాదములు స్వీకరించవలసి, దేవాలయ ట్రస్టీ శ్రీ అర్వవల్లిదుబ్బయ్యగారి బాలయ్య ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ సేవా కేంద్రాల ఏర్పాటుపై 24న సెమినార్

న్యూఢిల్లీ జూలై 11 (పి టి ఐ)

దేశంలో నిరుద్యోగులైన ఇంజనీరింగ్ ఉపాధి కల్పించడానికి ఉద్దేశించిన ఐదు వందల వ్యవసాయ సేవా కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను చర్చించడానికై ఈ నెల 24నుండిరెండు రోజుల పాటు జాతీయ స్థాయి సెమినార్ ఇక్కడ జరుగుతుంది

వివిధ రాష్ట్రాల వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు, పరిశ్రమలు వ్యవసాయశాఖల డైరెక్టర్లు వ్యవసాయిక యంత్రాల ఉత్పత్తిదారుల ప్రతినిధులు తదితర నిపుణులు ఈ సెమినార్‌లో పాల్గొంటారు

ఈ సెమినార్‌ను వ్యవసాయమంత్రిత్వశాఖ ఆధ్వర్యాన యువ పారిశ్రామికవేత్తల జాతీయ సంఘటనవారు ఏర్పాటు చేసినారు

ఈ సెమినార్‌లోనిచ్చిన సిఫారసులనుగురించి చర్చించి వాటి అమలుపై తీసుకోవలసిన చర్యలను సూచించడానికై ఆ తర్వాత, వ్యవసాయ-పరిశ్రమలమేనేజింగ్ డైరెక్టర్లు వ్యవసాయశాఖల డైరెక్టర్ల సమ్మేళనఏర్పడుతుందని సంఘటన విధానకార్యదర్శి శ్రీ బక్షదారీ అగర్వాల్ తెలిపారు

# మాదన్నపేట ఆర్యసమాజం

హైదరాబాద్, జూలై 11

మాదన్నపేటలో ఆర్యసమాజ్ ఎన్నికలు ఇటీవల శ్రీ దడిగే నాగభూషణం అధ్యక్షతన జరిగాయి ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు

అధ్యక్షుడు. శ్రీ దడిగే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు శ్రీ కె జీవన్, కార్యదర్శి శ్రీ నరి రాజశ్వర్ సహాయ కార్యదర్శి: శ్రీ బి ప్రతాపరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి: శ్రీ డి యాదగిరిరావు. కోశాధికారి: శ్రీ నరి నత్యనారాయణ

# స్కందగిరి సుబ్రహ్మణ్య దేవాలయంలో ఆదికృత్తికలఝర్పన

సికింద్రాబాద్ జూలై 11

విద్యారావ్ నగర్‌లోని కామాటినగర్ పక్కనున్న స్కందగిరి సుబ్రహ్మణ్య దేవాలయంలో ఈ నెల 12 నుండి 14 వరకు ఆదికృత్తిక ఉత్సవాలు జరుగుతుంది ప్రతిరోజూ ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంటవరకూ మరల సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ వివిధ కార్యక్రమాల నిర్వహణ జరుగుతుంది

# బోయింగ్ విమానానికి "శ్రీకృష్ణ దేవరాయలు" పేరు పెట్టాలని విజ్ఞప్తి

మచిలీపట్నం జూలై 11

ఎయిర్ ఇండియావారు కొనుగోలు చేస్తున్న బోయింగ్ 747 జంబో జెట్ విమానాలలో ఒకదానికి "శ్రీకృష్ణ దేవరాయల"గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ పౌర విమానయాన శాఖా మాత్యులు డాక్టర్ కరణసింగ్ గారికి, ఎయిర్ ఇండియా అధికారులకు "ప్రజా సౌహార్ద మిత్ర సమితి" విజ్ఞప్తి చేసింది. కేంద్ర మంత్రులు డాక్టర్ కె యల్ రావు బారిస్టర్ నరోజిని సహిత, కె హనుమంతయ్య, ఆంధ్రమంత్రులు శ్రీ జె వి నరసింగరావు శ్రీ వి వి నరసింహారావు, రాష్ట్రపతి శ్రీ వి వి గిరి కాంతమంది పార్లమెంటు అసెంబ్లీ సభ్యులకు కూడా ఇదేవిధంగా విజ్ఞప్తి చేశారు

# అల్జీరియాలో భారత రాయబారిగా బి. కె. సన్యాల్

న్యూఢిల్లీ, జూలై 11

అల్జీరియాలో భారత రాయబారిగా శ్రీ మహమ్మద్ యూనస్‌స్థానే శ్రీ బి కుమారేందు కుమార్ సన్యాల్ నియమితులయ్యారు అయిన ఎదనీ బాధ్యతలను త్వరలో స్వీకరిస్తారు శ్రీ సన్యాల్ ప్రస్తుతం అర్జెంటైనాలో భారత రాయబారిగా ఉంటున్నారు


# సిమెంటు కాలువలతో ప్రతి నీటి బొట్టు మీ పైరుకు చేరుతుంది

సిమెంటు కాలువలు నీటిని ఇంకి పోనివ్వవు. అందువల్ల మీ పైరులకు ఎల్లప్పుడు సమృద్ధిగా నీరు లభిస్తుంది. కొద్ది ఖర్చుతో ఏసిసి సిమెంటు కాలువ, మీకు దృఢమైన నీటి పారుదల వసతి ఏర్పడుతుంది. ఇప్పుడే పని ప్రారంభించండి.

మీ సమీపంలో అవసరాలకు దగ్గరలో వున్న ఏసిసి సిమెంట్ స్టాకిస్టుతో గాని లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదుతో గాని సంప్రదించండి.

ది కాన్సిల్ ఆఫ్ సిమెంట్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు నుండి ఉచిత సాంకేతిక సహాయం లభిస్తుంది.

ACC

రైతు మిత్రులు

ది అసోసియే

## బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యపై త్వరలో ఉద్యమం

కలకత్తా, జూలై 11 (పిటిఐ)

బంగ్లాదేశ్‌ను భారత ప్రభుత్వం త్వరలో గుర్తించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్యమాన్ని ప్రారంభించుతామని పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం హెచ్చరించినది.

డాక్టర్ పి.సి. చందర్ అధ్యక్షతన సమావేశమైన పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఒక తీర్మానంలో బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ఇంకా జాప్యం చేయడం తగదని కోరినది.

1970 నుండి పశ్చిమ బెంగాల్‌ను కేంద్రం ప్రత్యక్షంగా పాలిస్తూ ఉన్నా శాంతిభద్రతల పరిస్థితి బాగుపడలేదని రాష్ట్రంలో ఏర్పడిన అరాచకత్వాన్ని నియంత్రించడానికి అన్ని ప్రజాస్వామిక శక్తులు సంఘటితం కావాలని ఈ కార్యవర్గం విజ్ఞప్తి చేసినది.

వినోదిని సభ ఆధ్వర్యాన గత శుక్రవారంనాడు రవీంద్రభారతిలో వేదాంతం సత్యనారాయణ శర్మ ఆయన బృందం ప్రదర్శించిన "భామాకలాపం"లో కొన్ని దృశ్యాలు

## కూచిపూడి బృందం విదేశ యాత్ర

న్యూఢిల్లీ జూలై 11 (యు ఎస్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని సిద్ధేంద్రకళాక్షేత్రానికి చెందిన ఆరుగురు సభ్యులగల కూచిపూడి నృత్య బృందం, పంజాబ్‌కు చెందిన పదిమంది సభ్యులతో కూడిన భాంగ్రా నృత్య బృందంలో కూడుకున్న ఒక సాంస్కృతిక ప్రతినిధి వర్గం అల్జీరియా, ట్యునీషియా లెబనాన్, సిరియా దేశాలను సందర్శిస్తుంది

1971-72సంవత్సరపు సాంస్కృతిక వినిమయ కార్యక్రమం క్రింద కేంద్ర విదేశాంగశాఖ ఈ పర్యటనను ఏర్పాటు చేసింది

ఈ బృందాలు మంగళవారంనాడు ఢిల్లీనుండి అల్జీరియాకు బయలుదేరుతాయి

సూపరింటెండెంట్ కార్యాలయం
ప్రభుత్వ టి. బి. శానిటోరియం
అనంతగిరి: వికారాబాద్

### ప్రకటన

వికారాబాద్ రక్షణ్‌బాగ్ పునరావాస కేంద్రంలోనూ వికారాబాద్, అనంతగిరి, ప్రభుత్వ టి.బి. శానిటోరియంకు 1-6-71 నుండి 31-6-72 వరకు కొన్ని ఆహార పదార్థాల సరఫరాకు 10-7-71 తేదీ సోమవారం మధ్యాహ్నం 3-00 గంటల వరకు దిగువ సంతకం చేసిన వారు సీల్డ్ టెండరు కోరుచున్నారు. టెండర్ ఫారం ఇతర వివరాలు: అనంతగిరి టి. బి. శానిటోరియం కార్యాలయం నుండి పొందవచ్చును

సూపరింటెండెంట్

ఎక్స్-అఫిషియో డైరెక్టర్ కార్యాలయం
నెహ్రూ జూలాజికల్ పార్కు, హైదరాబాద్-2
ఆంధ్రప్రదేశ్

### ప్రకటన

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ నెహ్రూ జూలాజికల్ పార్కు ఎక్స్-అఫిషియో డైరెక్టర్ కార్యాలయం సోర్కిఫ్ మాజీయు డి. అయిన శ్రీ అజీత్ హాసీనకు తల్యాజేయడ మేమనగా, హైదరాబాద్. ఆంధ్రప్రదేశ్ నెహ్రూజూలాజికల్ పార్కులోని ప్రభుత్వ క్వార్టర్‌లో పెట్టిన సామాన్లు 16-7-71తేదీ లోపుగా తీసుకొని వెళ్ళగలవు లేనియెడల బహిరంగ వేలములో అమ్మబడును

[సం] క్యూరేటర్
ఎక్స్-అఫిషియో డైరెక్టర్ తరపున

## వృక్ష సంరక్షణకై నాగర్‌కర్నూల్ సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్, జూలై 11

నాగర్‌కర్నూల్‌లో ఈ సంవత్సరం వనమహోత్సవ సందర్భంగా అన్ని గ్రామాలలో వివిధ రకాల మొక్కలను నాటివెట్టి ఒక ప్రత్యేక పథకం నిర్వహించారు

పంచాయతీ సమితిఅధ్యక్షుడు శ్రీ బి. జంగిరెడ్డి, బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ కాశీంసమాజీ ప్రభృతులు వినరణాధికారులతోపాటు గ్రామాలలో పర్యటించి చింతయాగ్లిప్టస్ మొక్కలను గ్రామస్తులకు అందచేసారు. మానవనిత్యజీవితంలో వాటి ఉపయోగం, ప్రాముఖ్యతలను గ్రామస్థులకు వివరించారు

వృక్ష సంరక్షణేనూ వాటి అభివృద్ధికై కృషి చేయాలని శ్రీ జంగిరెడ్డి గ్రామస్థులకు విజ్ఞప్తిచేసారు

## గంగాధర సమితిలో చెరువుల మరమ్మతుకై ఇరవై వేలు

కరీంనగర్, జూలై 11

గంగాధర పంచాయతి సమితికి చెందిన స్థాయీ సంఘాల సమావేశం గత సోమవారం నాడు సమితి అధ్యక్షుడు శ్రీ వి. జగపతిరావు అధ్యక్షతన జరిగింది.

లక్ష్మీదేవిపల్లి గ్రామంలో కుట్టుపని కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికిగాను 500 రూపాయల, మహిళా మండలులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేయడానికై 500 రూపాయలు నాలుగవ స్థాయీ సంఘం మంజూరు చేసింది

కుర్మియాల్‌లోని ఉప్పరకుంట, వడియారంలోని కాటకుంట, నర్సారెడ్డిపల్లిలోని కుమ్మరకుంట, బొప్పనదండిలోని మంగలికుంట, గొల్లకుంట గార్కుకు ర్తిలోని కాటారం కుంట, కుర్మియాల్‌లోని వన్నారంపెద్ద చెరువు, దేశాయి చెరువు, చిట్యాలలోని ఊరచెరువుల మరమ్మతులు చిన్న తరహా నీటి పారుదల పనులకై 19414 రూపాయలు అరవ స్థాయీ సంఘం మంజూరు చేసినది

రోడ్ల నిర్మాణ పథకానికిగాను 37500 రూపాయల అంచనా వ్యయం, పాఠశాల మరమ్మతులు, భవనాలనిర్మాణానికై 6400 రూపాయల, కొండన్నపల్లి గ్రామంలో 2600 రూపాయల వ్యయంతో మంచినీటి బావి త్రవ్వకానికి అరవ స్థాయీ సంఘం మంజూరీ ఇచ్చింది.

## ముజీబ్ సలహాదారుతో కిసింజర్ సమాలోచనలు

### రాజకీయ పరిష్కారం సాధించడానికి తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయి సూచన

న్యూఢిల్లీ, జూలై 11 [యు యస్ ఐ]

డాక్టర్ కిసింజర్ నాదియాగలికి ప్రయాణం అంతరార్థం షేఖ్‌ముజీబుర్ రహమాన్‌తో రహస్యమంతనాలు సాగించడమే నన్న వార్తను రావల్పిండిలోని అమెరికా రాయబార కార్యాలయం ఖండించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ రావల్పిండి విలేకరి తెలుపుతున్నారు పిటిఐ ఇలా తెలుపుతున్నది

శ్రీ ముజీబ్‌కు రాజ్యాంగ, విదేశాంగ వ్యవహారాల సలహాదారుగా ఉన్న డాక్టర్ హుసేన్ ఇప్పుడు పాక్ నిర్బంధంలో ఉన్నారు. ఆయనను రావల్పిండికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న హిల్‌స్టేషన్ నాదియాగలికి తీసుకు వెళ్లినట్టు తెలుస్తున్నది

కిసింజర్ మొన్నటి నుండి నాదియాగలికోసే ఉన్నారు. అయితే అస్వస్థత కారణంగా పారిస్ ప్రయాణం వాయిదా వేసుకున్నట్టు వార్త వచ్చింది.

అమెరికన్ దౌత్యాధికారులకు చర్చల గురించి సమాచారంలేదు అయితే అవామీ లీగ్‌తో రాజకీయ పరిష్కారం తుదుర్పడానికి తీవ్ర ప్రయత్నం జరుగుతున్నట్టు విదేశ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

శ్రీ ముజీబుర్ రహమాన్‌నే నాదియాగలికి చర్చలకై తీసుకువెళ్ళారన్న వార్తను మాత్రం అమెరికా రాయబార కార్యాలయం ఖండించినది.

ఢాకాలో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌తో లోగడ సాగించిన విఫల చర్చలలో ముజీబ్‌కు ప్రధాన సలహాదారుగా ఉన్న వ్యక్తి డాక్టర్ హుసేన్ ముజీబ్‌తోసహా ఆయన కూడా పాక్ నిర్బంధంలో ఉన్నారు

కిసింజర్ గత బుధవారంనాడు పాకిస్తాన్‌కు వచ్చారు.

## బీద విద్యార్థులకు పుస్తకాల సరఫరా

### మంత్రి పెరుమాళ్ల ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం జూలై 11

రాష్ట్రంలోని హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులకు కనీససౌకర్యాలు కల్పించి వారిని అభివృద్ధి చేసే సంఘంలో ఒక స్థాయికి తెచ్చే ఉద్దేశ్యంతో ఇండస్ట్రియల్ మంజూరు చేయడం, బంజరు భూములను మంజూరు చేయడం, హరిజన వాడలకు రోడు దారులు నిర్మించడం, గ్రామాలలో మరుగుదొడ్లు, స్మశానాలు వాటికలు ఏర్పాటు చేయడం అనే బృహత్పథకాన్ని ప్రభుత్వము టపటి అమలుచేసేందుకై జిల్లా కలెక్టరూ ఆదేశాలు అందజేసినట్లు ఇచ్చట విలేకరులతో మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దానరి పెరుమాళ్ళు ఉద్ఘాటించారు. అయితే హరిజన కైస్తవులనుకూడా ఈ సందర్భంలో హరిజనులుగానే పాటించడం జరుగుతుందని వివరించారు

అభివృద్ధి కార్యక్రమాలలో పాడి గేదెలతోపాటు 500/- రూపాయలు ఇచ్చుట, బంజరు భూములు, వ్యవసాయపనిముట్లతోపాటు 500/- రూపాయలు, గృహ నిర్మాణములు నెలకొల్పుందుకై 1,000-5,000 రూపాయల వరకు సంక్షేమ శాఖ నుండి రుణం మంజూరు చేయుట, అనే పథకాలను అమలుజరిపేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి తెలియజేసారు.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దానరి పెరుమాళ్లు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తూ ఇచ్చటకు వచ్చి విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ఈ విషయాన్ని తెలియచేసారు. శాసన సభ్యుడు శ్రీ కర్తుల శాంతయ్య మంత్రి వెంట ఉన్నారు.

విద్యా విద్యార్థి వసతిగృహాల వివరం ప్రస్తావిస్తూ, సుమారు ఒక కోటి రూపాయలు ఈ సందర్భంలో మంజూరు అయినట్లు, వెనుకబడిన జాతులకు ప్రత్యేకంగా 30వేల రూపాయలు అయినవని. స్కాలర్ షిప్పులు, మంజూరు చేయడంలో జాప్యం జరుగకుండా కొంత మొత్తాన్ని ఆయా కాలేజీలు పాఠశాల అధికారులవద్ద ఉంచి మంజూరుచేసేందుకు ఏర్పాట్లుజరుగుతున్నవన్ని, కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పులకు మాత్రం 60శాతం పైబడి మార్కులు పొందగలిగిన విద్యార్థులకు మాత్రం లభించగలవని అన్నారు.

ఈ ఏడాదినుండి "పుస్తకాల బ్యాంక్" అనేదానిని ప్రతిశాఖలలో రూపొందించగలరనీ. ఇది ఒక అపూర్వమైన ఏర్పాటనీ, ఇది బీద విద్యార్థులు పుస్తకాలను కొనకుండా అద్దెకు సేకరించి చదువుకొనుటకు, వీలు కల్పించబడుతుందనీ మాత్రం తెలియజేసారు

ప్రస్తుతం నడుపుతున్న విద్యార్థి వసతి గృహాలను ప్రస్తావించి మాట్లాడుతూ ఇక నుండి ప్రయివేటు సంస్థలకింద ఉన్న వసతిగృహాలను, ప్రభుత్వం నడపవలసినట్లు వ్యక్తం చేసారు వసతిగృహాలకు అదనంగా 5 రూపాయలు మంజూరు చేసినట్లు, ఇది ఆహారరూపేణ "కేర్" సంస్థ ద్వారా సరఫరా చేసారనీ, ఇంకను వసతి గృహాల గ్రాంట్లు పంపిణీ చేసే అధికారం జిల్లా కలెక్టర్లకు అందజేసినట్లు శ్రీ పెరుమాళ్ళు వివరపరిచారు

పై పథకాలకు కావలసినవనరులు బడ్జెటులో రూపొందించినట్లు అవి మంజూరు ధాగలవనే ఆశాభావాన్ని మంత్రి శ్రీ పెరుమాళ్ళు వ్యక్తం చేసారు

భద్రాచలం సబ్‌డివిజన్ గురించివిలేకరులు ప్రశ్నించగా, దీనిని తిరిగి తూర్పు గోదావరిజిల్లాలో కలుపుటకై అనుకూలతను సూచించినా, ప్రభుత్వం ఇంకా రూపొందించలేదనీ, అయితే త్వరలో జరుగవచ్చునని మంత్రి వ్యక్తం చేసారు.

## పంచాయతీ సమితి కార్యాలయం నక్రెకల్
జిల్లా: నల్గొండ.

### టెండర్ నోటీస్

[illegible] మునిసిపల్ రోడ్ [illegible] 4-5-[illegible] గ్రామ్స్ కావలసిన [illegible] 11 హ్యాండ్‌రోటరీ తయారుచేయు [illegible] కొరకు 24 స్పేయర్ల 45 కాక్ [illegible] మరియు ట్రెజర్ కట్ ఆఫ్‌తో 14 [illegible] వట్టి రోడ్ ఎన్.టి 19, అమెరికన్ [illegible] మరుట్ హ్యాండ్ కంప్రెషన్ స్పేయర్ల వరకు దరఖాస్తులు కోరుచున్నారు. టెండర్లు 16-7-71 తేదీ మధ్యాహ్నం 2-00 గంటలవరకు పంపవలెను టెండర్లు 16-7-71 తేదీ సాయంత్రం 4-00గంటలకు తెరుస్తారు ఏ కారణం చూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంతభాగం అంగీకరించుట లేక నిరాకరించుటకు దిగువ సంతకందారు హక్కుకలిగి యున్నారు.

(వి. ఆర్. నక్సేనా)
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్
పి ఎన్. నక్రెకల్
జిల్లా: నల్గొండ.

## కుటుంబనియంత్రణ ఇతివృత్తంకల చలన చిత్రాలకు అవార్డులు

న్యూఢిల్లీ, జూలై 11 (పిటిఐ)

కుటుంబనియంత్రణ ఇతి వృత్తం తీసుకొని నిర్మించిన కథా చిత్రానికిచ్చేవరమ బహుమతిని మూడు చిత్రాలు "పరిణార్" (హిందీ) "ధర్మకన్య" (మరాఠి) "కాదిరూప్‌కాదేదాస్" (బంగాలి)పంచుకున్నాయి ద్వితీయ బహుమతి "బల్లతుమతి" (మలయాళం) చిత్రానికి లభించినది.

తక్కువ నిడివికల చిత్రాలలో 'బాప్‌రే బాప్' చిత్రానికి ప్రథమ బహుమతి, 'డేంజర్ సిగ్నల్'కు ద్వితీయ బహుమతి "దో యా తీన్ బచ్చే" చిత్రానికి తృతీయ బహుమతి లభించినది

శ్రీ హోమి జె హెచ్. తల్లెయార్‌ఖాన్ అధ్యక్షతన 14 మంది సభ్యులతో కూడుకున్న అవార్డుల సంఘం సిఫారసుల మేరకు, కుటుంబ నియంత్రణపై 1965 జనవరి ఒకటవ తేదీ నుండి 1969 డిసెంబర్ 31 మధ్య కాలంలో చిత్రీకరించిన చిత్రాలకు కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణ మంత్రిత్వశాఖ ఈ అవార్డులను ప్రకటించినది.

కథా చిత్రాలలో ఉత్తమ చిత్రానికి ప్రథమబహుమతిగా 75 వేలరూపాయలు ప్రకటించారు. దీనిలో 60 వేలు నిర్మాతకు 15 వేల రూపాయలు దర్శకునికి ఇస్తారు., 25 వేల రూపాయల ద్వితీయ బహుమతిలో 20 వేలు నిర్మాతకు ఐదు వేల రూపాయలు దర్శకునికి లభిస్తాయి

కుటుంబనియంత్రణపై చిత్రీకరించిన తక్కువ నిడివిగల ఉత్తమ చిత్రానికిచ్చే వది వేల రూపాయల ప్రథమ బహుమతిలో ఏడున్నర వేలు నిర్మాతకు రెండున్నర వేల దర్శకునికి ఇస్తారు. ఐదు వేల రూపాయల ద్వితీయ బహుమతిలో నిర్మాతకు నాలుగు వేలు దర్శకునికి వేయి రూపాయలు లభిస్తాయి. రెండు వేల రూపాయల తృతీయ బహుమతిలో 1500 రూపాయలు నిర్మాతకు ఐదు వందల రూపాయలు దర్శకునికి ఇస్తారు.

## తమిళనాడు విజిలెన్స్ శాఖ డైరెక్టర్ మృతి

మదరాస్, జూలై 11 (యు.ఎన్.ఐ)

తమిళనాడు విజిలెన్స్‌శాఖ డైరెక్టర్ ఆర్. ఎం. మహదేవన్ నేడు బెంగుళూరులో దివంగతులైనారు ఆయన వయస్సు 52 సంవత్సరాలు.

మహదేవన్ ఇటీవలివరకు తమిళనాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా పని చేశారు ఆయనకు భార్య కూతురు ఉన్నారు.

## నిజామాబాద్ జిల్లా మోటార్ డ్రైవర్లు, కార్మికుల సంఘం

నిజామాబాద్, జూలై 11

నిజామాబాద్‌జిల్లా మోటార్ డ్రైవర్లు కార్మికుల సంఘ సర్వసభ్య సమావేశం ఎన్నికలు ఇటీవల జరిగిన సభ్యుడు శ్రీ కె వి. గంగాధర్ అధ్యక్షతన జరిగాయి దిగువ పేర్కొన్న వారిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శాసన సభ్యుడు శ్రీ కె వి. గంగాధర్ ఉపాధ్యక్షుడు శ్రీవిక్కులాల్ ప్రధాన కార్యదర్శి: శ్రీ వి ఎల్ కాంతారావు సంయుక్తకార్యదర్శులు: శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ శ్రీ వజీర్‌బాల్ హుస్సేన్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ హుస్సేన్‌ఖాన్, శ్రీ భీమ్‌రెడ్డి, కోశాధికారి: శ్రీ కరీమొద్దీన్.

బాల్కొండలో ఈ సంఘం ప్రారంభించిన శాఖకు కార్యదర్శిగా శ్రీ పి. వెంటయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ ముజవర్ ఉద్దీన్ ఎన్నికైనారు

## కూచిపూడి సిద్ధేంద్ర కళా క్షేత్రం విద్యార్థినులకు ఉచిత వసతి సదుపాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూలై 11

కూచిపూడిలోని సిద్ధేంద్ర కళాక్షేత్రం నిర్వహించే ఐదు సంవత్సరాల కూచిపూడి నృత్యం కోర్సులో ప్రవేశం పొందగోరే బాలికలు తమ దరఖాస్తులను పైకేంద్రానికి పంపుకోవలసిందిగా ప్రిన్సిపాల్ శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ విజ్ఞప్తి చేసారు

ఏ నృత్యరీతిలోనైనా ఒక సంవత్సరం అనుభవం ఉండి, చక్కని గాత్రానికి తోడు సౌందర్య వంతురాండ్రయిన 15 సంవత్సరాల లోపు బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు

వారికి విద్యార్థి ఉపకార వేతనంతో సహా ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ఆయన "ఆంధ్రభూమి"ప్రతినిధికి తెప్పారు.

## అక్కన్నపేట హైస్కూల్ విద్యార్థి సంఘం

మెదక్, జూలై 11

మెదక్ తాలూకా అక్కన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు గత గురువారంనాడు ప్రధానోపాధ్యాయుడు శ్రీవి చంద్రమౌళి, శ్రీజి.భక్తవత్సలరావు అధ్యక్షతన జరిగాయి. ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు,

అధ్యక్షుడు:ఎమ్.తూమయ్య. ఉపాధ్యక్షుడు: సి.హెచ్.నారాయణ, కార్యదర్శి: ఎ.యాదయ్య. సహాయ కార్యదర్శి: జి.సిద్దయ్య, ఆటల కార్యదర్శి ఎస్. అంజయ్య. సాంస్కృతిక కార్యదర్శి: హెచ్.గాల్‌రెడ్డి, ఉపన్యాస కార్యదర్శి: ఎస్.కృష్ణారావు.

## మూడు భాషలలో స్వాధీన బంగ్లా బేతార్ కేంద్ర ప్రసారాలు

కలకత్తా, జూలై 11 (పిటిఐ)

స్వాధీన బంగ్లా బేతార్ కేంద్రంనిన్న ఉర్దూ ప్రసారాలను కూడా ప్రారంభించినది ఇప్పటివరకు ఈ స్వతంత్ర బంగ్లాదేశ్ రేడియో బెంగాలీ, ఇంగ్లీషులలోనే ప్రసారాలను చేస్తూ ఉండేది. ఈ ఉర్దూ కార్యక్రమాలను కూడా అదే వేవ్ లెన్త్ 361-44 లేక 800 కిలో సైకిల్స్‌పై వినవచ్చును.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
## టెండర్ నోటీసు

ప్రకటన నెం: డి3/హెచ్‌డబ్ల్యుడబ్ల్యు/71-72/డిబి/239

దిగువ తెల్పిన పనికి వాటికి ఎదురుగా పేర్కొన్న తేదీలలో సాయంత్రం 4-00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి (ఆర్ అండ్ బి) హైదరాబాద్ వాటర్ వర్క్సు డివిజన్, ప్రతాప్‌బాగ్ మాలకుంటలోడ్, హైదరాబాద్-ఆ వారు లైసెన్సు పొందిన కంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్ కోరుచున్నారు టెండర్లు అదే రోజు సాయంత్రం 4-00కు తెరవబడును. టెండర్‌దార ఆమోదిత ప్రతినిధులు హాజరుకావచ్చును

| క్రమ సంఖ్య | పని పేరు | కంట్రాక్టు పద్ధతి | ధరావతు | కాలపరిమితి | టెండర్ ఫారం అమ్మే తేదీ | టెండర్ స్వీకరించే తేదీ | టెండర్ తెరిచే తేదీ | టెండర్ తీసుకోనే తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ మాలకుంట రోడ్, ప్రతాప్ బాగ్‌లో హైదరాబాద్ లీజ్ ఎగ్రి వాటర్ డివిజన్ ఆవరణలో సెంట్ సెకిల్ షెడ్ లిజ్ | రు: 500/- | సెటుఆక్రమించు కున్నతేది నుండి ఒక సంవత్సరం | రు. 5-15 | 9-7-71 | 10-7-71 నుండి 15-7-71 | 12-7-71 | 19-7-71 |

నోటు: 1 టెండర్ డాక్యుమెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి (పి డబ్ల్యు డి) హైదరాబాద్ వాటర్ వర్క్సు ప్రతాప్‌బాగ్, గోషామహాల్, హైదరాబాద్ (ఆ ప్ర.) నుండి పని రోజుల్లో పొందవచ్చును

2 టెండర్‌దారు టెండరు వంపక పోయిన డిపార్టుమెంట్ వారు రద్దు పరచిన టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి చెల్లించరు

3. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లో లేదా ఏ ప్రభుత్వ ట్రజరీలోనైన దిగువ తెల్పిన ఎకౌంటు పద్దుకు చెల్లించవలెను "యు" రెమిటెన్సులు పి డబ్ల్యు (iii) ఇతర రెమిటెన్సులు పి. డబ్ల్యు.డి.చే నడ్డ బాటు చేయబడుతుంది (టెండరు డాక్యుమెంట్ ఖరీదు) పని పేరు

4 ధరావతు పైకం దిగువ తెల్పిన ఎకౌంటు పద్దుకు చెల్లించవలెను. ధరావతు రు. 500/- పని "టి" డిపాజిట్స్ ఎడ్వాన్సు పార్ట్ - II వడ్డీలేని డిపాజిట్ - రెవిన్యూ డిపాజిట్ ధరావతు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి పి డబ్ల్యు డి హైదరాబాద్, వాటర్ వర్క్సు డివిజన్ నెం. I

5. టెండరు డాక్యుమెంట్లు స్వయంగా తీసుకోవచ్చును ఇవి పోస్టు ద్వారా కోరే యెడల అదనంగా రు. 2/- ఐటమ్ నెం. 3లో చూపిన ప్రకారం ఎకౌంటు పద్దు క్రింద ప్రభుత్వ ట్రజరీలో చెల్లించవలెను. సదరు చలాన్ దరఖాస్తుకు జతపరచవలెను ఏ విధమైన ఆలస్యం లేక మరో విధంగా దరఖాస్తుదారుకు డాక్యుమెంట్లు అందని విషయంలో ఈ డిపార్టుమెంటుకు బాధ్యత పుండదు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి [పి.డబ్ల్యు డి]
హైదరాబాద్ వాటర్ వర్క్సు, డివిజన్ నెం. 1

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్‌శాఖ
## చీప్ టెండర్ నోటీసు

[మూడవ సారి పిలుపు]

నెం. 7535/ డి బి/ డబ్ల్యు ఎల్/ 70-34.

పనికి ఎదురుగా పేర్కొన్న తేదీన భారత కాలమానం ప్రకారం) మధ్యాహ్నం 3-00 గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) వెస్ట్ నర్సిల్ 1-2-20 గగన్‌మహాల్‌రోడ్ హైదరాబాద్-29 (ఆం ప్ర.) వారు ప్రముఖ కంపెనీల నుండి సీల్డ్ టెండరు కోరుచున్నారు. టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు తెరుస్తారు. టెండరుదార్ల ఆమోదం పొందిన ప్రతినిధులు హాజరు కావచ్చును.

| క్రమ సంఖ్య | పని పేరు | కంట్రాక్టు పద్ధతి | ధరావతు | కాలపరిమితి | టెండర్ ఫారం అమ్మే తేదీ | టెండర్ స్వీకరించే తేదీ | టెండర్ తెరిచే తేదీ | టెండర్ తీసుకోనే తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | వరంగల్ నీటినరవరా అభివృద్ధి పథకం 2- ఎ దశ - సరఫరా సి ఐ స్టయిన్‌వాల్స్, డబుల్ ఎయిర్ బాల్స్ ఐ ఎస్ ఐ. స్పెసిఫికేషనుకు భయ పరచిన (ఐ. ఎస్ ఐ మార్కింగ్‌లో) వరంగల్ నీటినరవరా అభివృద్ధి పథకానికి డెలివరీ | కె-2 | రు. 1,50-00 | ఒకసెట్ | రు. 5-10 | 12-7-71 | 14-7-71 | 26-7-71 |

1. పైన స్పెసిఫికేషనతో టెండర్ డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, (ప్రణాళికాగ్రం) వెస్ట్ నర్సిల్, 1-2-20 గగన్‌మహాల్ రోడ్, హైదరాబాద్-29 (ఆం ప్ర.) నుండి పైన పేర్కొన్న తేదీవరకు పని రోజుల్లో పొందవచ్చును
2. కంట్రాక్టరు టెండరు వంపక పోయినా లేదా డిపార్టుమెంటువారు రద్దుపరచిన టెండరు డాక్యుమెంట్లను ఖరీదు తిరిగి చెల్లించరు
3. టెండర్ డాక్యుమెంట్లు ఖరీదు ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైన లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోనైనా లేదా వాటి బ్రాంచీలలోనైనా దిగున ఎకౌంటు పద్దుకు చెల్లించవలెను
"యు" రెమిటెన్సులు 1 రెమిటెన్సులు" ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ డివిజన్ వరంగల్ వారికి టెండరు డాక్యుమెంటు ఖరీదు క్రింద చెల్లించి సదరు చలాన్ టెండరుకు జతపరుచవలెను
4. ధరావతు పైకం దిగువ ఎకౌంటు పద్దుక్రింద చెల్లించవలెను
"టి" డిపాజిట్ ఎడ్వాన్సు పార్ట్ 2- డిపాజిట్ - వడ్డీలేనిది- రెవిన్యూ డిపాజిట్లు - ధరావతుపైకం" ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, వరంగల్ వారిపేర చెల్లించవలెను
5. టెండరు డాక్యుమెంట్లు స్వయంగానే తీసుకోవలెను ఇవి పోస్టుద్వారా కోరే యెడల అదనపు ఖరీదు రు. 3-00 (మూడు రూపాయలు) ప్రభుత్వ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు వాటి బ్రాంచీలలో ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్ డివిజన్ వరంగల్ వారిపేర పైన తెల్పిన ఐటమ్‌లో పేర్కొన్న ప్రకారం చెల్లించి చలాన్ దరఖాస్తుకు జతపరుచవలెను.

[డి. గోపాల్‌రెడ్డి]
సూపరింటెండింగ్ ఇంజనీర్
పబ్లిక్ హెల్త్ వెస్ట్ నర్సిల్, హైదరాబాద్

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
## పరిశ్రమలశాఖ: ఉపాధి కల్పనా పథకాలు
ఎగ్జిబిషన్ గ్రౌండ్సు: హైదరాబాద్

### ప్రకటన

ఉపాధికల్పనాపథకాల క్రింద తెలుగు టైప్‌రైటింగ్ అండ్ షార్ట్ హ్యాండ్‌లో ఎర్పాటయిన శిక్షణ పథకంలో దిగువ తెల్పిన పదవులకు రిక్రూట్‌మెంట్‌కు హైదరాబాద్ అండ్ సికిందరాబాద్ నివాసులనుండి దరఖాస్తులు కోరుచున్నారు.-

| పథకం పేరు | పదవి పేరు | పదవుల సంఖ్య | జీతం స్కేల్ | నిర్ణీతమైన విద్యా యోగ్యతలు |
|---|---|---|---|---|
| 1. | ఇన్‌స్ట్రక్టర్స్ పార్ట్‌టైమ్ | 2 | నెలకుమొత్తం జీతం 150/- | అభ్యర్థి మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణుడయి వృత్తిలో కనీసం 3 సం: అనుభవంతో టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు యిచ్చిన తెలుగు షార్ట్ హ్యాండ్ టైప్ రైటింగ్‌లో లోయర్ గ్రేడ్ సర్టిఫికెట్ ఉన్నత యోగ్యతలు, అనుభవం వున్న వారికి ప్రాముఖ్యం. ఇంట నగరాలకు చెందిన అభ్యర్థులకుకూడా ప్రాముఖ్యం గలదు. |

దరఖాస్తులో, పేరు, చిరునామా, వయస్సు, విద్యాయోగ్యత, అనుభవం మొదలగు వివరాలు పేర్కొని వాటి నెంబరు చెప్పి, సాంకేతిక విద్య, అనుభవం మొదలగు వాటిని రూడి పరచు సర్టిఫికెట్ కాపీలు జతపరచి: అసిస్టెంట్ డైరెక్టర్ (ఉపాధి కల్పనా పథకాలు) ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాదులోని అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయానికి 28-7-71 తేదీ సాయంత్రం 5-00 గంటలలోపు అందజేయవలెను.

దరఖాస్తుదార్లు ఇంటర్‌వ్యూకు పిలిచినపుడు తమ స్వంతఖర్చులపైన అసిస్టెంట్ డైరెక్టర్ (ఉపాధికల్పనా పథకాలు) ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్‌లో హాజరు కావలెను. ఇంటర్వ్యూ సమయంలో ఒరిజినల్ సర్టిఫికేట్లు చూపించవలెను

అసిస్టెంట్ డైరెక్టర్,
(ఉపాధికల్పనా పథకాలు)

# క్రీడాభూమి

## ఈ తరం బాలలు అద్భుతవంతులు

### బాలానందసంఘం సభలో తెన్నేటి అభిభాషణ

హైదరాబాద్, జూలై 11

ఈ నాటి బాలలకు ఆంధ్రబాలానందసంఘం కల్పిస్తున్న సేవ అపూర్వము. బాలబాలికల పఠన-వినోద మనోవికాసముల అవశ్యకతను గుర్తించి, గత పాతికసంవత్సరాలనుంచీ అక్కయ్య, అన్నయ్యలు బాలానంద సంఘాలను స్థాపించి బాలల మనోవికాసానికి కృషిచేస్తున్నారు. మా తరం వారికి చిన్నప్పుడు ఈ అవకాశాలే లేవు. ఈ తరం బాలలు నిజంగా అద్భుతవంతులు. ఈ నాడు జాతీయ సమైక్యత కొరకై పెద్దలు ఎన్నో యత్నాలు చేస్తున్నారు. ఈ బాలానందం బాలలు విజ్ఞాన యాత్రలు చేసి తత్ఫలితంగా వారిలో దేశ సమైక్యతా భావాలు అంకురించడం గొప్ప విశేషం—అని పార్లమెంటు మాజీసభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గత ఆదివారం వారు బాలానందం కార్యక్రమం హాలులో జరిగిన సభలో ప్రసంగించారు.

బాలానందం సంఘం నెలవారీ జరిపించే కార్యక్రమానికి శ్రీమతి కె. సగుణమణి అధ్యక్షత వహించారు.

శ్రీమతి జానకి సాగర్ "బాలానందం సమాలు—సాంస్కృతిక కార్యక్రమాలు" గురించి ఉపన్యసించారు.

బాలలలో ఒకనూతన ఉత్సాహం, తల్లిలో ఒక వ్యక్తిత్వం కలిగించి వారిని బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేసంస్థ బాలానందం. ఈ సంస్థను స్థాపించి ఉచ్చ పదంగా దక్కని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న అక్కయ్య, అన్నయ్యలకు బాలలోకం ఎంతో ఋణపడివుంది అని శ్రీమతి జానకి సాగర్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

శ్రీమతి సుగుణమణి తమ తుది ఉపన్యాసంలో బాలానందం చేస్తున్న సేవను కొనియాడారు. బాలలకు కావలసినస్వేచ్ఛ క్రమశిక్షణ, జాతీయ భావాలు-ఇవన్నీ బాలానందసంఘంలోనే లభిస్తాయి అని అన్నారు.

ఇటీవల రష్యాలో జరిగిన అఖిల బాలల నాటకోత్సవాలలో పాలొని రజతపాతకం గెలుచుకొనివచ్చిన బాలసంఘ సభ్యులు తమ అనుభవాలను చెప్పారు.

డా॥ కిషోర్, బాబీ శర్మ, రాజాబాబు, పి వి లక్ష్మి, అర్ శైలజ, శ్రీమతి రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమాలలో పాలొన్నారు. ఐదేళ్ళబాలుడు డా॥ పి వి రామకరావు (బాబీ) ఎంతో ధైర్యంగా ఉపన్యసించిన సైనం ప్రేక్షకులను ముగ్ధులనుచేసింది.

"సిండిల్లా" నాటిక

ఈ సందర్భంగా సంఘంలోని జూనియర్ బాలలు "సిండిలా" అనే నాటికను ప్రదర్శించారు. సిండిలాగా డా॥ శైలజ, నవలిలగా డా॥ తోటపల్లి చక్కగా నటించారు.

"బాలసంగమాలో" అధివక్త శ్రీ న్యాపతి రాఘవరావు అన్నయ్య వందన సమర్పణచేసారు.

## విద్యుచ్ఛక్తిశాఖసిబ్బంది నిరాహారదీక్ష కొనసాగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నంగారెడ్డి జూలై 11

బకాయిలు చెల్లించాలని, రిటెంచ్‌మెంటును నిలిపివేయాలని, సిబ్బంది సంఘ కార్యవర్గ సభ్యుల బదిలీలను ఆపివేయాలని కోరుతూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సంఘం, సంగారెడ్డిశాఖ కార్యవర్గ సభ్యులు కొంతమంది ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్షకొనసాగుతున్నది.

ఐ.ఎన్.టి.యు.సికి అనుబంధంగా ఉన్న మెదక్‌జిల్లా విద్యుచ్ఛక్తి సిబ్బంది సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్గ నైజింగ్ కార్యదర్శి వరుసగా ఈనెల 6.7 తేదీలనుండి నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు.

ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యగైకొనకపోతే తాము కూడానిరవధిక నిరాహారదీక్షలో పాల్గొనవలసి వస్తుందని విద్యుచ్ఛక్తిబోర్డు కార్మికులు హెచ్చరించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో వ్యాయామ క్రీడల అభివృద్ధికై సూచన

హైదరాబాద్ జూలై 11 (పి.టి.ఐ)

గ్రామీణ ప్రాంతాలలో వ్యాయామ క్రీడలలో ప్రావీణ్యాన్ని పెంపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర క్రీడామండలి ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

కొన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో స్టేడియంలు నిర్మిస్తున్నారని విగతాబోట్ల స్టేడియంల నిర్మాణానికి అభ్యర్థనలు వస్తున్నాయని ఆయన తెలియజేసారు. జిలా కలెక్టర్ల సహాయంతో వీటిని సాధించవచ్చునని ఆయన అన్నారు.

కలెక్టర్లు వ్యాయామ క్రీడల విషయాలపట్ల మరింత ఆసక్తి కనబరచి, యువజనులలో వ్యాయామ క్రీడల ప్రావీణ్యతను పెంచేందుకు కృషి సల్పాలనిఆయన సూచించారు.

రాష్ట్ర క్రీడామండలికి ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటును హెచ్చించాలనివచ్చిన అధ్యక్షుడు శ్రీ ఎం ఎ రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

## ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లలో బ్యాటింగ్‌లో గవాస్కర్ అధికుడు

### విశ్వనాథ్‌కు ద్వితీయ స్థానం: బౌలింగ్‌లో వెంకటరాఘవన్, చంద్రశేఖర్, బేడీల ప్రతిభ

బొంబాయి జూలై 11 (పిటిఐ)

భారతజట్టు ఇంగ్లాండు పర్యటనలో ఇంతవరకు ఆడిన మ్యాచిలలో సునీల్ గవాస్కర్ అత్యధిక పరుగులు చేసి బ్యాటింగ్‌లో అధికుడుగా ఉన్నాడు.

ఇంతవరకు మొత్తం 6 మ్యాచ్‌ల జరిగగా గవాస్కర్ నాల్గింటిలోపాల్గొన్నాడు ఈ నాల్గింటిలోను ఏడు ఇన్నింగ్స్‌లలో అతడు మొత్తం 345 పరుగులు చేశాడు ఇందులో ఒకదానిలో బౌట్ కాలేదు సరాసరిని అతడు ఒక్కొక్క ఇన్నింగ్స్‌కు 61.83 పరుగుల సాధించాడు ఒకే ఇన్నింగ్స్‌లో అతను సాధించిన అత్యధిక స్కోరు 166పరుగులు లైసెస్టర్‌షైర్‌తో జరిగిన పోటీలో అతడు ఈ పరుగులు సాధించాడు.

బ్యాటింగ్‌లో గవాస్కర్ తరువాత విశ్వనాథ్ రెండవస్థానంలో ఉన్నాడు అతడు కూడా మొత్తం నాలుగు మ్యాచిలలో పాల్గొన్నాడు ఏడు ఇన్నింగ్స్‌లలోను మొత్తం 289పరుగులు చేసాడు రెండు సెంచరీలు సాధించాడు ఒకే ఇన్నింగ్స్‌లో అతడు చేసిన అత్యధిక పరుగులు 115 (నాటౌట్) ఇతడు మొత్తం రెండు ఇన్నింగ్స్‌లలో బౌట్ కాలేదు సరాసరి అతను 57.80 పరుగులు చేశాడు

సోల్కర్ ఏడు ఇన్నింగ్స్‌లలోను 215 పరుగులు చేశాడు ఇతడు కూడా రెండు ఇన్నింగ్స్‌లలో బౌట్ కాలేదు. ఒకే ఇన్నింగ్స్‌లో ఇతడు చేసిన అత్యధిక స్కోరు 52 సరాసరి పరుగులు 43

జట్టు కెప్టెన్ వడేకర్ మొత్తం ఏడు ఇన్నింగ్స్‌లో 255 పరుగులు చేశాడు ఒకే ఇన్నింగ్స్‌లో బౌట్ కాలేదు ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు 126 సరాసరిని 42.50 పరుగులు చేశాడు

మన్‌కడ్ కూడా ఏడు ఇన్నింగ్స్‌లలో ఆడాడు మొత్తం 201 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 52 సరాసరిన 33.50 పరుగులు చేసాడు ఒక ఇన్నింగ్స్‌లు బౌట్ కాలేదు

ఆరవ స్థానంలో ఉన్న హైదరాబాద్ ఆటగాడు అబిద్‌అలీ మూడు మ్యాచిలలోను ఆరు ఇన్నింగ్స్‌లలో ఆడి మొత్తం 145 పరుగులు చేసాడు అత్యధిక స్కోరు 61 సరాసరి స్కోరు 24.16 పరుగులు

నగరానికి చెందిన మరో ఆటగాడు అబ్బాసీఅలీబేగ్ నాలుగు మ్యాచిలో ఏడు ఇన్నింగ్స్‌లలో పాలొని మొత్తం 184 పరుగులు చేశాడు అత్యధిక స్కోరు 58 సరాసరిని 23.42 పరుగుల సాధించాడు.

బౌలింగ్‌లో వెంకటరాఘవన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతడు మొత్తం 495 పరుగులకు 22 వికెట్లు సాధించాడు. అంటే సరాసరిన 19.77 పరుగులకు ఒక వికెట్ సంపాదించాడు

చంద్రశేఖర్ 466 పరుగులకు 21 వికెట్లు సంపాదించాడు సరాసరి 22.19 పరుగులకు ఒక వికెట్ సాధించాడు

బేడీ 581 పరుగులకు 16 వికెట్లు సాధించాడు. సరాసరిన 22.06 పరుగులకు ఒక వికెట్ తీసుకున్నాడు

ప్రసన్న సరాసరిన 37.62 పరుగులకు ఒక వికెట్ సంపాదించాడు. మొత్తం 301పరుగులకు 8వికెట్లు మాత్రమే సంపాదించగలిగాడు

గవాస్కర్ 38పరుగులకు రెండు వికెట్లు, గోవిందరాజ్ 151పరుగులకు 4వికెట్లు సంపాదించారు.

## టోకు ధరల సూచి పెరుగుదల

న్యూఢిల్లీ జూలై 11

1971. జూన్ 19వ తేదీతో అంతమైన వారంలో అధికారిక టోకు ధరల సూచి (1962లో 100 పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొంటే) 185.8కు అంటే 1.5 శాతం పెరిగిందని తెలుస్తున్నది అంతకుముందు వారం ఇది 184.8 పాయింట్లు ఉన్నది. 1970 జూన్ 19వ తేదీతో అంతమయ్యే వారం కంటె ఇది 2 శాతం ఎక్కువ.

అంతకు ముందు మే నెలలో అధికారిక టోకు ధరల సూచి 1962లో 100 పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొంటే 182.0కు అంటే 0.1 శాతం తగ్గిందని తెలుస్తున్నది అంతకుముందు నెలలో 182.2 పాయింటు ఉన్నది అంటే మే నెలలో అధికారిక టోకు ధరల సూచి 0.1 శాతం తగ్గింది

## మధిర ప్రాంతంలో పోలియో వ్యాధి

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం జిల్లా, జూలై 11

పోలియో వ్యాధి మధిర, దాని పరిసర గ్రామాలలో ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయం వర్గాలవల్ల తెలియ వచ్చింది

ఇప్పటికి సుమారు ఒక డజను మంది పిల్లలకు పోలియోవచ్చిన్నూ, ఈ వ్యాధి వచ్చి పిల్లలలోనే వ్యాపిస్తున్నట్లు వార్త అందిన వెంటనే ఖమ్మం జిలా ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ కృష్ణరావు వ్యాధి సోకిన ప్రాంతాలకు పోయి, వ్యాధి నిరోధానికై కావలసిన మందులను ఆ ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించారు

## దోమల్‌గూడలో బండమైసమ్మ పూజలు

హైదరాబాద్, జూలై 11

దోమలగూడ ప్రాంతంలోని రామానంద్‌నగర్‌లో బండమైసమ్మ పూజలు ఈ నెల 18వ తేదీ ఆదివారంనాడు జరపడానికై ఇటీవల శ్రీ కె. అంతయ్య అధ్యక్షతన సమావేశమైన ఐ సీ కమిటి కార్యవర్గం నిర్ణయించింది.

కమిటీ నూతనకార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ కె అంతయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ వి మల్లేశం, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి మల్లేశం, సంయుక్త కార్యదర్శి శ్రీ అబ్దుల్ నవీద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ జి గురవయ్య శ్రీ జి బాబువియా కోశాధికారి: శ్రీ పి ఎంయ్య

సభ్యులు: శ్రీయుతులు డి మల్లయ్య వై యాదగిరి పి పోచయ్య పి. రాజమల్లు ఎమ్ రామదాసు, ఆర్ రత్నయ్య కె నారాయణ.

## లడక్ జిల్లాలో తొలిసారిగా మొక్కజొన్న పంట

లడక్, జూలై 11 (యు.ఎన్.ఐ)

పోలాండ్ మీద పరిశోధనలు జరిపే నిపుణులు జమ్మూకాశ్మీర్‌లోని లడక్ జిల్లాలో తొలిసారిగా మొక్కజొన్న పండించడంలో కృత కృత్యులయ్యారు

లడక్ బాగా ఎత్తైన ప్రదేశం ఇక్కడ వార్షికవర్షపాతం కేవలం ఐదు అంగుళాలు మాత్రమే లడక్ భూములలో గొర్రెపు బావులద్వారా సేద్యం చేయించడానికి కూడా పైప్రయోగాలు అవిరళ కృషి సలుపుతున్నది

## పంజాబ్, హర్యానాలలో పెద్ద ఎత్తున ఆహార ధాన్యం కొనగోలు

న్యూఢిల్లీ, జూలై 11 (యుఎన్ఐ)

పంజాబ్ హర్యానాలలోని ధాన్యం వర్తకులు తడిసిపోకుండా చేయడానికై ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ పెద్ద పెట్టున ధాన్యాన్ని కొని దానిని నిలువ చేయడానికై తగు గిడ్డంగి సౌకర్యాలను సమకూర్చుకుంటున్నది.

ఈ మధ్య పశ్చిమ ప్రదేశ్ నిపుణుల బృందం ఐదు రోజులపాటు పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్‌లలో పర్యటించి అక్కడి ఆహార ధాన్యాల మండీల పరిస్థితిని గమనించింది వరదలవల్ల పంటల ఆహార ధాన్యాలు దెబ్బతింటున్నాయి. పంజాబ్‌లో చాలా భాగం గోధుమను ఆహార ధాన్యాల వ్యాపార సంస్థకొనుగోలు చేసినది. హర్యానాలో వర్షాలవల్ల చాలా భాగం ఆహార ధాన్యాలు చెడిపోయినవి

## రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీషు బోధనాభాష కళాశాలలు

### ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, జూలై 11 (పి టి ఐ)

కళాశాలస్థాయిలో బోధనాభాషగా తెలుగును ప్రవేశపెట్టినప్పటికి ప్రత్యామ్నాయంగా ఇంగ్లీషు బోధనాభాష కూడాకొనసాగగలదని, ఇంగ్లీషులో 40 శాతం మార్కులు వచ్చిన వారికి వీటిలో ప్రవేశం లభించగలదని ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు మరోసారి స్పష్టం చేసారు

మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన కలెక్టర్ల సమావేశానంతరం పత్రికలవారితో మాటాడుతూ ఇంగ్లీషు బోధనాభాష కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా ఉంటాయని ఇంగ్లీషులోనే చదువుకొనదలచిన విద్యార్థులకు అవకాశాన్ని నిరాకరించడం జర్గదనీ స్పష్టం చేశారు

పాఠశాలల స్థాయిలో వార్షిక పరీక్షలను రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ అన్నివర్గాలూ హర్షం ప్రకటించాయని దేశంలోనిమిగతా రాష్ట్రప్రభుత్వాలుకూడా మనం అదర్శం కాగలమని ఆశించారు దీనివల్ల పరీక్షలను రద్దుచెయ్యడం అంటే పరీక్షలే ఉండవని కాదనీ నిజానికి వదేపదే కానుపరీక్షలు ఇవ్వడంకన్నా ఎక్కువసార్లు జరపడం ద్వారాను, 75 శాతం హాజరీ నిబంధన ద్వారానూ విద్యార్థులు అధ్యయనం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించడానికి అవకాశం లభించగలదని ఆయన అన్నారు.

## బూదిదతో ఇటుకల తయారీ

న్యూఢిల్లీ జూలై 11 (యు.ఎన్ఐ)

థర్మల్ విద్యుత్ కేంద్రాలలోని (పే-అష్)లో త్వరలోనే ఇటుకలు తయారు చేయబోతున్నారు

ఇందుకోసం పోలెండ్ సహకారంతో మధ్యదాను సమీపంలోని ఏన్నూరు వద్ద కోటి 65 లక్షలతో నిర్మిస్తున్న కర్మాగారం ఈ ఏడాది అరంభానికి పని పారంభిస్తుంది

నిమెంటు సున్నం, పే-అష్‌ల ఉపయోగించి ఈ కర్మాగారంలో ఏటా ఏడుకోట్ల ఇటుకలు తయారుచేసారు.

బూదిద నుండి ఇటుకలు తయారు చేయడం దేశంలో ఇదే ప్రథమం

## బంగ్లాదేశ్ జర్నలిస్టుల పర్యటనకు ఏర్పాటుకు కృషి

బెంగుళూరు జూలై 11 (యు.ఎన్ ఐ)

బంగ్లాదేశ్ జర్నలిస్టుల పర్యటనకు సహాయం చేయాలని కర్నాటక వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీర్మానించింది

## కడప జిలా గ్రామాలలో కక్షలకు మూలకారణం దారిద్ర్యమే

### పులివెందల శాసన సభ్యుడు బసిరెడ్డి వివరణ

కడప జూలై 11

ఈ జిల్లాలోనానాటికి అధికమవుతున్న తీవ్ర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం వెంటనే తీసికొనవలసిన చర్యల పరిశీలనకు రాష్ట్ర అంతరంగికి వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ జలగం వెంగళరావు యిటీవల పులివెందల పట్టణానికివచ్చినప్పుడు సందర్భంలో పంచాయతీ సమితి సభ్యుల సమావేశం జరిగింది

స్థానిక శాసన సభ్యులు శ్రీ బసిరెడ్డి ప్రసంగిస్తూ కడప జిలాలోని వదమటి తాలూకాలైన పులివెందల ఎర్రగుడి తాలూకాలలో నేరాలు కక్షలు పెచ్చు పెరిగి పోవడానికి ఈ పాంతాల ప్రజల ఆర్థిక దుస్థితి ముఖ్యకారణమనీ, పూర్వం యీ తాలూకా సుభిక్షంగా ఉన్నప్పుడు నేరాలు లేకపోవడం గమనార్హమని అన్నారు

ప్రస్తుతం పులివెందల ప్రాంతంలో బావుల త్రవ్వకం అధికం కావడం వలన అనేక బావులలో నీరు పడక, నీరున్న బావులలో ఊటలు తగ్గుటవలన వంటలు సక్రమంగా పండకపోవడం మూలాన రైతులు, రైతు కూలీలకు తగినంత పని లేక అసంతృప్తి చెంది, ఆర్థిక దుస్థితి వలన పార్టీలు అధికమై నేరాలు కక్షలు అధిక సంఖ్యలో జరిగడం పరిపాటయిందని పోలీసు అధికారుల వైఖరి కూడ గ్రామకక్షలకు కొంత తోడ్పడుతున్నదనీ ఆయన అన్నారు

జిల్లా అధికారులు తమ క్రింది అధికారుల ప్రవర్తనను సకాలంలో సమీక్షిస్తూ వారి వైఖరిలో మార్పులు కలుగ చేస్తే తప్ప పార్టీలలోని వైషమ్యాలు తగ్గి కక్షలు పార్టీలు, పటుత్వం కూడ తగ్గిపోతుందని అన్నారు

ప్రభుత్వం ఎంత పటిష్టంగా పనిచేసినా పోలీసు ఎంతో దీక్షగా కృషిచేసినంత మాత్రాన పార్టీలు, కక్షలు, సమసిపోవనీ, ప్రజల వారి ప్రతినిధులైన సమితి అధ్యక్షులు, శాసనసభ్యుల సహకారం అవసరమని. ప్రజలంతా సుహృద్భావంతో పోలీసులతో సహకరించి శాంతి భద్రతలను నెలకొల్పాలని శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి చేశారు

పులివెందల కాల్వ తవ్వకం పనిని రాజకీయ పరిస్థితులకుకానీ ఆర్థిక పరిస్థితులకుగానీ ముడిపెట్టక వెంటనే కాల్వ తవ్వకాన్ని చేపట్టి యీ ప్రాంత సమీకృత ఆర్థికాభివృద్ధికి కృషి చేసే కక్షలు, పార్టీలు సమసిపోయే అవకాశం ఉంటుందని, అన్నారు కిషర్ స్కీం ఫలవంతం కావలయునంటే మొట్ట మొదట తగినంత నీటి సౌకర్యం కలిగించవలసి ఉంటుందని. అందుకు మంత్రిగారు తమ వంతు బడిని ఉపయోగించి, పులివెందుల కాల్వ తవ్వడానికి కృషి చేస్తానని ఆశిస్తున్నానన్నారు

మాజీ శాసన సభ్యులైన శ్రీ సి. బాలిరెడ్డి ప్రసంగిస్తూ, పూర్వం ఈ ప్రాంతంలో అనేక కక్షలు పార్టీలు, ఉన్నవారు జిల్లాఅధికారుల సహాయంతో అనధికార శాంతి సంఘాలను స్థాపించి గ్రామగ్రామానికి శాంతి యాత్రలుచేసి అక్కడి కక్షలే పార్టీలను, కక్షలను రూపుమాపివారని, యీ మధ్య క్రింది తరగతి పోలీసు అధికారులు పరోక్షంగా శాంతి సంఘాలను నిరుత్సాహ పరుస్తూ, గ్రామ కక్షలు, పార్టీలు అధిక మయ్యేందుకు దోహదం చేస్తున్నారని, కావున జిల్లా అధికారులు పరస్పర శాంతి సంఘాలను పునరుద్ధరించి కక్షలు సమసిపోయేట్టు కృషి చేయవలసి ఉంటుందని అన్నారు

జిలా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్ సూర్యనారాయణరెడ్డి, సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, అనేక సందర్భాలలో గ్రామాలలోని పాఠశాల ఉపాధ్యాయులు అయా ప్రాంతాలలోని కక్షలకు, పార్టీలకు నాయకత్వం వహిస్తూ, శాంతి భద్రతలకుభంగం కలిగిస్తున్నట్టు పరిస్థితులు కనిపిస్తున్నాయని. కావున ఉపాధ్యాయులు రాజకీయాలకు దూరంగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

సభా ప్రారంభంలో సమితి అధ్యక్షుడు శ్రీ డి రామకృష్ణారెడ్డి ఉపన్యసిస్తూ, క్రిందటి రెండు, మూడు మాసాలుగా యీ ప్రాంతంలో గ్రామ కక్షల వలన అనేక విషమ సమస్యలను ఎదుర్కొన వలసి వస్తున్నదనీ ఎంతో ముందుకు పోవలసిన యీ తాలూకా కక్షలవలన, ఆర్థికంగానూ ఇతరత్రా కూడ ఎంతోనష్టపడి ఉన్నామనీ, గ్రామ పెద్దలు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సహకరించి, గ్రామ కక్షలు సమసిపోయేటట్టు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

జిల్లా కలెక్టరు శ్రీ యస్. వి గిరి జిల్లాపోలీసు అధికారి మేజర్ విశ్వనాథ్, జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ సుబ్బాజ్జాలు. సహాయ జిలా పోలీసు అధికారి శ్రీ రామస్వామి కూడా సమితి సర్వసభ్య సమావేశానికి హాజరైనారు.


## కావలెను

హైదరాబాద్ అబిడ్ సర్కిల్ బోతి హౌ జంక్షన్ మార్కెట్ సమీపమున లేదా సికిందరాబాద్ కింగ్స్‌వేలో ఒక షోరూమ్ కావలెను

సంప్రదించండి: పి బి-19 కెరాఫ్ ఆంధ్రభూమి.

(ఆర్-5988)

## ప్రకటన

లైసెన్సు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు తయారుచేయబడినదని ఆంధ్రప్రదేశ్ బాన్, టేరింగ్ కంపెనీ 1962 చట్టం 29వ సెక్షన్‌లో చదువబడు కంపెనీల 1956 చట్టం 25వ సెక్షన్ ననుసరించి ఇందు మూలమున తెల్పనైనది

ఆంధ్రప్రదేశ్ స్టీల్ రి-రోలర్స్ అసోసియేషన్ "లిమిటెడ్" లేదా "ప్రైవేట్ లిమిటెడ్" అనే పదముల చేర్పకుండా పరిమితమైన బాధ్యతలతో కంపెనీగా రిజిష్టరు చేయుట.

2. కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ తెల్పనైనవి:-

(1) ఆంధ్రప్రదేశ్‌లో స్టీల్ రి-రోలర్స్ ప్రయోజనాల అభివృద్ధి, ప్రోత్సాహం, పరిరక్షణ చేయుట

(2) రాష్ట్రంలో స్టీల్ రి-రోలింగ్ పరిశ్రమకు సంబంధించిన అన్ని ప్రశ్నల పరిశీలించుట

2(ఎ) ప్రతిపాదితమైన కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ ప్రాప్తి మెమొరాండం కావిని

ఆంధ్రప్రదేశ్ స్టీల్ రి-రోలర్స్ అసోసియేషన్ 3-5-822/6, హైదర్‌గూడ హైదరాబాద్-1 చిరునామాలో చూడవచ్చును.

3. ఈ దరఖాస్తుకు ఏ వ్యక్తి, పరిమ కంపెనీ, కార్పొరేషన్‌కు అభ్యంతరం వున్నయెడల అట్టి దానిని ఒక ఉత్తరం ద్వారా: అడిషనల్ సెక్రెటరీటు గవర్నమెంట్, పరిశ్రమలశాఖ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ కాన్, టేరింగ్ కంపెనీల రిజిస్ట్రార్ హనుమాన్ టేకిడి హైదరాబాద్-1 వారికి అందజేయవలెను

(టి. ఎల్. కిపాడియా)

రిజి స్ట్రేషన్ అండ్ ప్రెసిడెంట్

తేది: 18-6-71

## సులభమైన వాయిదాలలో

## రు. 1 లేదా 2

రేడియోలు, టాన్సిస్టరు, స్టీల్ పర్నీచరు, గార్డెన్ తుర్పులు, సైకిళ్ళు, ఎలక్ట్రికల్ పంకాలు, టేపు-కమ్-టేప్ రికార్డరు, ఫౌంటెన్ పెన్నులు, పెట్రోమాక్సులు, టార్చిలైటు, నల్లిన ఏ బ్రాండ్ విలువైన వస్తువులు పొందుటకు రు. 1 లేదా 2 చెల్లించి పెట్టుబడి పెట్టండి

బాటాలో దయచేసి ఆఖరు తేది 14-7-71.

ముఖ్య ప్రకటన

సభ్యులందరు తమ బాకీదారుల పేరుమీద 12-7-71 తేదీలోపు తెలియజేయవలెను. జిలాల సభ్యులు తమ మండల కార్యదర్శులకు పంపవలెను సీక్రమ్ నెంబరు కాదు వెంటనే గ్రూప్ నెంబరు పెర్కొనవలెను

సంప్రదించండి. పి పి నెం 4818

## ఆషా ట్రేడర్స్

గవర్నమెంట్ రిజిస్టర్డ్ నెం: 6874

5-8-818/4గౌ పాపాలాల్ రోడ్ యంగోక్

హైదరాబాద్-12

Khan & Sons

## 150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా సాగాలంటే మీ పిల్లలు బాగా అభివృద్ధి పొందాలంటే గల డాక్టర్ స్పెషలిస్టుల సంప్రదింపులతో బలహీనతకు, నరాల బలహీనతకు చికిత్సచేయించుకోవడం ద్వారా లభించిన ఫలితాలు ఇవ్వగలరు

160 సంవత్సరాలనుంచి ప్రఖ్యాతినొంది వారి ఇంట పంపకాలంగా పట్టు, దున్నదని మరువకుడు. అయినప్పటి పేరు సంప్రతించి కొంచెమైనప్పటికీ ఇవి బలాన్ని పొంది పిల్లలు పుట్టకపోవడం, పిల్లలు పుట్టి చనిపోవడం, నరాల బలహీనత, చిక్కిపోవడం, ఇవన్నీ దూరం చేసి ఆరోగ్యవంతులు కావడానికి ఇవి ఉపయోగపడును

వీటిని ఎందుకు ఆలస్యం చేసుకోకుండా వెంటనే వాడండి. ఇవి ఎక్కువ ఫలితాలనిస్తాయి. ఇవి ఎక్కువ ఫలితాలనిస్తాయి. ఇవి ఎక్కువ ఫలితాలనిస్తాయి.

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్వరాలయ ఎదుట, వన్ టౌన్ రోడు

వారాయణగూడ లోకల్, హైదరాబాద్

అసమానమైన కొత్తస్టాక్ వచ్చింది.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి.

## చేనేత చీరలు

1. పోరంపల్లి వ్యూర్ సిల్క్ అండ్ జి
2. వెంకటగిరి వ్యూర్ జరీబూట
3. గద్వాల వ్యూర్ జరీ పెద్ద అంచు అండ్ బెక్ డిజైన్
4. వారాయణపేట టసర్ సిల్క్ అండ్ జరీ అంచు
5. కంచి; నూలు బెక్ డిజైన్‌లు
6. షోలాపూర్; నూలు బెక్ డిజైనులు

సిద్ధిపేట బూటా

నిరాశ చెందక నేడె విచ్చేయండి:

## హ్యాండ్లూమ్ సెంటర్

బాంబల్ స్టేషన్ ఎదుట. హైదరాబాద్ ఫోన్: (28961)

10% ప్రత్యేక తగ్గింపు

మా బోరు చూచిన తర్వాతనే లోపలికి విచ్చేయండి

(Jamsheed)

## కావలెను

పిస్తాలు పని చేసే పెద్దిల్లులోనైన రిల్సులో ఎంబాసింగ్‌కు మంచి స్థితిలో వున్న ఒక సెకండ్‌హ్యాండ్ పేపర్ ఎంబాసింగ్ మెషిన్ కావలెను. వెంటనే పూర్తి వివరాలతోను తక్కువ ధరతోను దరఖాస్తులు పంపండి

నెం. ఎ. బి-20 కెరాఫ్ ఆంధ్రభూమికి పంపవలెను


## ఆసియా బ్యాడ్మింటన్ పోటీలకు భారతజట్టు

అమృత్‌సర్, జూలై 11 (పిటిఐ)

జకార్తాలో ఆగస్టు 18 నుండి 21 వరకు జరిగే ఆసియా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే భారతజట్టు సభ్యుల పేరను నిన్న ప్రకటించారు

వారిపేర్లివి: సురేష్‌గోయెల్, దీపమోష్ అనిప్ సర్దియా, దేవేందర్ అహుజా, రోమెన్‌మోహ్

## ఉత్తర కొరియాకు చైనా అండదండలు

### మావో సేతుంగ్ ప్రకటన

టోక్యో, జూలై 11 (పి.పి)

అమెరికన్ సామ్రాజ్యవాదులు ఉత్తర కొరియా పైనగాని, దక్షిణ కొరియా పైనగాని దాడి జరపడానికి పూనుకున్నట్లయితే, చైనా, ఉత్తర కొరియా ప్రజలు భుజం భుజం కలిపి ఎదురు దెబ్బకొట్టగలరని చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావోసేతుంగ్ పేర్కొన్నారు

ఉత్తరకొరియా ప్రధాన మంత్రి కిమ్-ఇల్-సంగ్ పేర పంపిన ఒక సందేశంలో అంతర్జాతీయ పరిస్థితి ప్రపంచ ప్రజానీకానికి అనుకూలంగానూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ మారిపోయినదని అన్నారు

మావోసేతుంగ్ లన్‌పియాన్‌లో సంతకాలు చేసిన ఈవందేశం పూర్వ పాలాన్ని అధికార నవజైనా వారాసంస్థ జారీచేసిన సమాచారం టోక్యో రేడియో ప్రసారం చేసినది.




లింటాస్-RIN. 5 A-255 TL

హ

# అమెరికా సైనిక సహాయ సమాచారం రక్షణ శాఖకు తెలియదని వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 11 (యు ఎన్.ఐ)

నిక్సన్ ప్రభుత్వం మనదేశానికి 1972 ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల డాలర్ల సైనిక సహాయం ఇవ్వ సంకల్పించినట్టు తమకు సమాచారం రాలేదని మన రక్షణ మంత్రిత్వశాఖ వర్గాలు తెల్పాయి.

విస్కాన్సిన్ డెమొక్రాట్ సెనేటరు విలియం ప్రాక్ మైర్ నిక్సన్ ప్రభుత్వ కొత్త నిర్ణయాలను ప్రకటిస్తానని హెచ్చరించడంతో విన్న వాషింగ్టన్ అధికారులు సైనిక సహాయానికి సంబంధించిన అంశాలను ప్రకటించారు.

పాకిస్తాన్‌కు 75 లక్షల డాలర్ల సైనిక సహాయం అందజేస్తున్నట్టు ఆ ప్రకటన ద్వారా వెల్లడైనది.

అమెరికా మొత్తం 42 దేశాలకు 236 కోట్ల డాలర్ల సైనిక సహాయం ఇవ్వదలచినట్టు వాషింగ్టన్ ప్రకటన తెలుపుతున్నది. గత సంవత్సరం జేసిన సహాయంకంటే 12కోట్ల డాలర్లు ఎక్కువ.

## ఫ్రాంక్‌ఫర్ట్ నుండి బంగ్లా కాందిశీకులకు ఆహారపదార్థాలు

ఫ్రాంక్‌ఫర్ట్, జూలై 11 (యు ఎన్ పి)

13 ఉమ్మడి ఆహార పదార్థాలు కొనడాలను తీసుకొని గతరాత్రి ఒక విమానం ఇక్కడి నుండి భారత దేశానికి బయలు దేరినది. కొన్నిటితో పాటు ఈ విమానం సంవత్సర ఆవసరానికి అవసరమైన యావత్తు పొగాకును తీసుకొని వస్తున్నది.

అంతర్జాతీయ వైద్య సంఘం జారు చేసిన ఈ సంవత్సర ఆవసరాన్ని ఏదైనా ఒక బంగ్లా కాందిశీకుల శిబిరం వద్ద ఏర్పాటు చేస్తారు.

## శీతాకాలంలో బెంగాల్‌లో ప్రజల పునరావాసానికి రెడ్‌క్రాస్ తోడ్పాటు

న్యూఢిల్లీ, జూలై 11 (యు ఎన్ ఐ)

తూర్పుబెంగాల్‌లో తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పునరావాస కార్యక్రమాన్ని అమలుపరచడానికి జెనీవాలోని రెడ్‌క్రాస్‌లీగ్ అంగీకరించింది.

జెనీవాలోని రెడ్ క్రాస్ లీగ్ కార్యదర్శితో ఈ సందర్భంగా సంప్రతింపులు జరిపి ఢాకాకు తిరిగివచ్చిన తూర్పు బెంగాల్ రెడ్‌క్రాస్‌సంస్థ చైర్‌మెన్ జస్టిస్ మూతిస్టామ్ ఈ సమాచారాన్ని ప్రకటించారు.

## ఉప్పల్ కలాన్ సకలార్థ సహకార సంఘం

హైదరాబాద్, జూలై 11

ఉప్పల్ కలాన్‌లో సకలార్థ సహకార సంఘం నూతన కార్యవర్గానికి ఇటీవల ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ మోత్కూరు రామచంద్రం, కార్యదర్శి శ్రీ జెట్టి నరేష్, డైరెక్టర్లు: శ్రీయుతులు కొండూరు వీరేశం, మేకల సుదర్శన్‌రెడ్డి, బజారు చంద్రయ్య, బింగి బాల్‌రాజు, విత్కుమళ్ళ లక్ష్మీనారాయణ.

మనోహర్
నిజాంబాద్
ప్రతిరోజు ఉదయం 10-30 గం.
ఎన్ ఏ టి. వారి
"జయసింహ"
నటీనటులు: ఎన్ టి రామారావు, తుస్ వి రంగారావు, అంజలి దేవి, రేలంగి (ఆర్-4931)

రహాత్
ప్రతిరోజూ ఉదయం 10-30గం
మొదటిసారి ఉదయం ఆటలు
"సాహస వీరుడు"
(కొత్త ప్రింటు)
తా: ఎం జి రామచంద్రన్, భానుమతి, లలిత, పద్మిని, రాగిణి
దర్శకత్వం: డి. యోగానంద్

కమల్-హైదరాబాద్
12, 13 14 15 తారీఖులు
ఉదయం 11-15 గం.
"శభాష్ సత్యం"
తా: కృష్ణ రాజశ్రీ రాజబాబు, విజయలలిత, కళ్యాణరాయణ

## చిత్రావతి నదిపై వంతెన నిర్మాణానికి సత్వర చర్యలకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, జూలై 11

రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇటీవల ఈ జిల్లాలో జరిగిన దుర్ఘటనలను దృష్ట్యా రెండు రోజుల పర్యటనకై పులివెందులకు విచ్చేసిన సందర్భంగా పులివెందుల వంతాయతి సమితి, వారోకవినళ వృత్తమను సమర్పిస్తూ ఈ ప్రాంతము చాలా సాధారణమైనదైనను, వర్షాభావము చేత అనేక మార్లు కరువునకు గురి అయినదనీ ప్రజలకు జీవనాధార పని లేనందున, కష్టం కు. వైపమ్యాలకు దారి తీయుచున్నదనీ ఈ కష్టాన్ను వైపమ్యాలను రూపుమాపి ఈ ప్రాంత గ్రామస్థులకు జీవనాధారమైన పులివెందుల కాలువ పనిని సత్వరమే ప్రారంభించుటకై ప్రభుత్వములో తమవంతుగా ఐదిని వినియోగించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

పంచాయతీ సమితి సిబ్బంది సభ్యుల సంఖ్య అధికమగుటవలన ప్రస్తుత కార్యాలయ భవనములు చాలకున్నవనీ, సమితి సమావేశపు గది లేనందున సర్వసభ్య సమావేశములు జరుపుట కష్టతరముగా ఉన్నదనీ సమావేశభవనమునకై కనీసం 50 వేల రూపాయలు మంజూరు చేయవలసిందిగా విన్నవించారు.

పార్నపల్లెవద్ద చిత్రావతి నదికి వంతెన (కాజ్‌వే) నమూరు దశాబ్ది ప్రణమే మంజూరు అయినప్పటికీ వంతెన నిర్మాణ కార్యక్రమము ప్రారంభింప లేదనీ ఈ పథకమునకు కావలసిన నిధులను కేటాయించి, కడప ఆనంతపురం జిల్లాల రాకపోకల సౌకర్యములు అభివృద్ధికై సహాయం చేయవలసినదిగా వినతి పత్రంలో విన్నవించారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ డి రంగారెడ్డిపై వినతి పత్రం మంత్రికి సమర్పించారు.

## "బంగ్లాదేశ్ పాలనను ప్రజా ప్రతినిధులకు అప్పగించాలి"

### పాకిస్తాన్‌కు రాజస్థాన్ ముఖ్యమంత్రి సలహా

జైపూర్, జూలై 11 (పి టి ఐ)

బంగ్లాదేశ్ సమస్య కేవలం పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారం కాలేదని రాజస్థాన్ ముఖ్యమంత్రి బర్కతుల్లాఖాన్ తెలిపారు.

నిన్న స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులేసిన సభలో మాట్లాడుతూ రాజస్థాన్ ముఖ్యమంత్రి బంగ్లాదేశ్‌లోని వాస్తవమైన ప్రజాప్రతినిధులకు పాకిస్తాన్ పాలనాధికారాన్ని అప్పగించి భారతదేశానికి వచ్చిన లక్షలాది కాందిశీకులు స్వదేశం వెళ్ళడానికి తగిన అనుకూల పరిస్థితులను సృష్టించాలని బంగ్లా కాందిశీకులకు భారత ప్రభుత్వం తాత్కాలిక ప్రాతిపదికపై అవసరమైన సహాయాన్ని అందించుతుందని అన్నారు.

తమ ప్రభుత్వం రాజస్థాన్‌లోని దళిత వరాల సాంఘిక ఆర్థికపరిస్థితులను అభివృద్ధి పరచడానికి కృతనిశ్చయమై ఉన్నదనీ తొలిచర్యగా భూములులేని దళితులకు భూమిలను ఇవ్వగలదని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని ఉన్నవారు అట్టి భూములను ప్రభుత్వానికి ఇచ్చివేయాలని బర్కతుల్లాఖాన్ కోరారు.

## సంఘాల కార్మిక సంఘానికి కేంద్ర ప్రభుత్వం గుర్తింపు

హైదరాబాద్, జూలై 11

హైదరాబాద్‌లోని మింట్‌కు చెందిన టంకశాల కార్మిక సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందనీ, ఈ సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ కె కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి యాదగిరి ఉన్నారనీ ఈ సంఘం ఐ ఎన్ టి యు సి కి అనుబంధ సంస్థగా పనిచేస్తున్నదనీ, సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి యాదగిరి వివరించారు.

గత మూడు సంవత్సరాలనుండి మింట్ కార్మికులకు గుర్తింపు అయిన సంఘం లేనందున కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదనీ, ఇప్పుడు మింట్ మాస్టర్ శ్రీ డి సి. ముఖర్జీ కార్మికుల సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించడానికి వాగ్దానం చేసారనీ శ్రీ యాదగిరి పైప్రకటనలో వివరించారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె విజయభాస్కరరెడ్డి (ఎడమ నుండి మూడవ వారు) డాక్టర్ రమేశ్‌పాయ్ శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ ఆయన బృందాన్ని చిత్రంలో చూడవచ్చు.

## పాకిస్తాన్‌కు ఫ్రెంచి ఆయుధాల విక్రయం ఆపివేతపై ప్రశంస

లండన్, జూలై 11 (ఎ పి)

పాకిస్తాన్‌కు ఆయుధ సామగ్రి విక్రయాన్ని ఫ్రాన్సు నిలిపివేయడాన్ని లండన్‌నుండి వెలువడే అబ్జర్వర్ పత్రిక ప్రశంసించింది.

అబ్జర్వర్ పత్రిక నేటి సంపాదకీయంలో ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం విజ్ఞతతో కూడుకున్నదని పేర్కొనింది. బంగ్లాదేశ్ జెండా ఉత్పత్తికి అనుమతించడాన్ని విమర్శించినది.

## అలహాబాద్ హైకోర్టులో జడ్జీల నియామకం

న్యూఢిల్లీ, జూలై 11

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి శ్రీ మొహమ్మద్ హామీద్ హుస్సేన్‌ను అలహాబాద్ ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తిగా నియమించారు.

శ్రీ హుస్సేన్ ఈ నెల 7వ తేదీనుంచి రెండు సంవత్సరాలపాటు ఈ పదవిలో ఉంటారు.

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి శ్రీ నూతి భూషణ్ మాలిక్‌ను అలహాబాద్ ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తిగా నియమించారు.

శ్రీ మాలిక్ ఈ నెల 23వ తేదీ నుంచి రెండు సంవత్సరాలపాటు ఈ పదవిలో ఉంటారు.

## బంగ్లాదేశ్‌లో విద్యా విధానాన్ని మార్చడానికి పాకిస్తాన్ ప్రయత్నం

### ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు

కరాచీ, జూలై 11 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సైన్యం కొనసాగిస్తున్న మూక ఉమ్మడి హత్యాకాండకు తోడుగా పాక్ సైనిక పాలకులు విద్యావిధానాన్ని కూడా పూర్తిగా మార్చివేయదలుస్తున్నారు.

ఢాకా నుండి వెలువడే ఇంగ్లీషు దినపత్రిక "మార్నింగ్ న్యూస్" కథనాన్ని అనుసరించి బంగ్లాదేశ్‌లో యూనివర్సిటీ విద్యావిధానాన్ని పునర్నిర్మించడానికి సైనికాధికారులు ఏడుగురు సభ్యుల కమిటీని వేశారు.

రాజధాని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సయ్యద్ సజ్జాద్ హుసేన్ ఈ కమిటీకి నాయకులు. ఆయన మేనేజింగ్ అనుయాయులు ఏ పిలేలో ఈ పద్ధతాన్ని బంగా స్వాతంత్ర్య యోధులు ఆక్రమించినప్పుడు ఆయనను వారు పదవి నుండి తొలగించారు.

బంగ్లాదేశ్‌లో సైనికదర్యాప్తు ప్రారంభమైన తర్వాత జనవరి టిక్కా ఖాన్ ఏర్పరచిన జాతీయ పునర్నిర్మాణ జ్యూరీ డైరెక్టర్ డాక్టర్ హసనుజ్జామాన్ ఈ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. పాకిస్తాన్ జాతీయ ఆకాంక్షలను పూర్తి చేయడానికై తోడ్పడే విధంగా పాఠ్య ప్రణాళికను సవరించడం ఈ కమిటీ పరిశీలనాంశాలలో ఒకటి.

## బన్సీలాల్ పేటలో హరిజన కాంగ్రెస్ కమిటీ

సికిందరాబాద్, జూలై 11

బన్సీలాల్ పేటలో హరిజన కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ టి బి ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారిని 1971-72 సంవత్సర కార్యవర్గానికి ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ టి బి. ముత్యాలు, ఉపాధ్యక్షుడు: శ్రీ టి పోచయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి.వి బలయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎస్ బి మల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ టి దురయ్య కోశాధికారి: శ్రీ జి.డ స్వామి. సంయుక్త కోశాధికారి: శ్రీ జి రాజావలి

సభ్యులు: శ్రీయుతులు సి పుల్లయ్య జి మల్లయ్య, కె. మల్లేశ్. ఎస్. బుచ్చమ్మ

Printed by K. R. Pattabhiram. B.A for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.B. Editor: Gora Sastry.

## సోవియటు ప్రజలకు సంస్కృతంపై ఎనలేని అభిరుచి

### డాక్టర్ రాఘవన్ పర్యటనానుభవాలు

మద్రాసు, జూలై 11

సాంస్కృతిక పనిమీద కార్యక్రమం కింద ఇటీవలనే సోవియట్ దేశం వచ్చిన అంతర్జాతీయ విశ్వాతీగల సంస్కృత పండితులు డాక్టర్ వి రాఘవన్ "సోవియటు యూనియనులో బాలామంది యువకులు సంస్కృతం చదవటానికి పూనుకోవడం బాల సంతోషం కలిగినదంది" అన్నారు శ్రీ రాఘవన్ పదానుపదం విశ్వవిద్యాలయంలో సంస్కృతం ప్రొఫెసరు: జవాహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం 'ఫెలో' (రిసర్చ్).

సోవియటు ప్రజల సాంస్కృతిక జీవిత రంగాలన్నీ ఇంచుమించు రాఘవన్ పరిశీలించారు ఆదేశంలో దైవభక్తులకు పూర్తి ఆరాధనా స్వాతంత్ర్యం ఉన్నదని పెద్దకూతురు ప్రభుత్వ వ్యవహారాలలో కలగచేసుకోనంత వరకు మతానికి అక్కడ పూర్తి స్వేచ్ఛ ఉన్నదన్నారు చర్చిలు తమ అమూల్య వస్తువులు తమవద్దనే వుంచుకొంటున్నాయి మాస్కోకు 90 కిలోమీటర్ల దూరంలో వున్న జాగోర్స్క్ మఠంలో వున్నో అమూల్యమైన కిరీటాలూ ఆభరణాలు జాగ్రత్తపరచబడి ఉండడం చూసేను అన్నారు రాఘవన్. విలేకరితో మాట్లాడుతూ మాస్కో యూనివర్సిటీ రష్యాకూ పేట్రియార్క్ ఎన్నికలు జరిగినప్పుడు ఆయన అక్కడే వున్నారు. ఆ ఎన్నిక జరిగిన పద్ధతికి వెళ్ళడం కూడా

సాంస్కృతిక సంబంధాలు కొనాడడానికి సోవియట్ పట్టుత్వం తీసుకొంటున్న శ్రద్ధను శ్రీ రాఘవన్ పంతోషంగా పేర్కొన్నారు.

ఆయన 1971 మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకూ సోవియట్ యూనియనులో పర్యటించారు. సాంస్కృతికంగా భారత దేశానికి ఆసక్తి కలిగించే ప్రదేశాలను చూసేరు.

ఆయన ఇదివరలో 1965లో మొదటి పర్యాయ సోవియటును దర్శించారు. ఇది రెండవ తూరి.

రాఘవన్ తమ మొదటి సందర్శనంలో చూసినదానికీ దీనికీ రష్యన్లకు ఈ మార్పు వచ్చిందా.

తమ సందర్శనంలో వారు ముఖ్యమైన మ్యూజియములను, పాఠ్య విద్యాలయాల సంస్థలను విశ్వవిద్యాలయాలనీ, పాఠ్య పీఠాలను, శాస్త్రవిజ్ఞాన పరిషత్, పాఠ్య విభాగాన్ని, శాస్త్రసంస్థలనీ చూశారు పండితులనీ, కళాకారులనీ కలుసుకొన్నారు పరస్పరాభిప్రాయగల సదస్సులు జరిపారు భారత భాషలకు, సాహిత్యానికి సంబంధించిన వాఙ్మయపత్రికలూ, అచ్చయిన పుస్తకాలూ చూశారు భారత దేశానికి అనుకూలమైన పుండే ఫలితాలను అనేక మ్యూజియములలో చూశారు ఆయన కలుసుకొన్న అత్యంత ప్రముఖ పండితులలో కల్యాణోవ్ ఒకరు. ఈయన లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు మహాభారతాన్ని రష్యన్ భాషలోకి అనువదించేరు. ఆయన సంస్కృత భాషలో స్వాగతోపన్యాసం ఇవ్వడం రాఘవన్‌కు ఆశ్చర్యం కలిగించింది లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయం ప్రాచ్యవిభాగాధ్యక్షురాలు నవకోవా, ఎర్మన్, జుగ్రోవ్, జనిక్. తికోమిరిన్ (పాఠ్య విద్యాసంస్థలను ఆయన అక్కడ కలుసుకొన్నారు

అన్నిటికన్నా నుంచి తెచ్చిన లిఖిత గ్రంథంవల్లితాళపత్రానిరామవన్ అక్కడ చూశారు ఎన్నో శతాబ్దాల క్రితం హిందూ పండితులు, ఉపాధ్యాయులూ, బ్రాహ్మణులూ అక్కడకు వలసపోయి కావ్యాల ఏర్పరచుకొన్నారు వర్షాలు భారతి ఆగ్రంథం, దానిలో శ్లోకాలూ వైదిక రచనలూ ఉన్నాయి

లెనిన్‌గ్రాడ్ పబ్లిక్ గ్రంథాలయంలో బాలా ఎక్కువ సంఖ్యలో సంస్కృత పాఠ్య ప్రతులున్నాయని శ్రీ రాఘవన్ అన్నారు

లెనిన్‌గ్రాడ్‌లోని హెర్మిటాజ్ మ్యూజియమ్ చూచేటప్పుడు బాలా గొప్పదని ఆయన అన్నారు

వారు దేశ చరిత్రను వెలుగులోకి తేగల అమూల్యమైన సాంస్కృతిక సంపద సోవియట్ యూనియనుతో భద్రపరచబడిందంటూ శ్రీ రాఘవన్ ఇలా అన్నారు "సోవియట్ మ్యూజియములలో వున్న సంపదల విలువనింకా మనం గుర్తించలేదు భారత దేశ తమ సంస్కృతిని అర్థం చేసుకొనేందుకై ఉపయోగపడడంకోసం వానిని వివరాలతో ప్రచురించాలి రెండు దేశాల పండితులపర్యాయ అధికమయిన సహకారం అవసరం సోవియటు యూనియనులోని దక్షిణాది రిపబ్లిక్కులకు వెళ్ళుచుంది భారతీయ పండితుల్ని పంపించాలి" అక్కడున్న గ్రంథ సమృద్ధియాన్ని బాగా వినియోగంలో పెట్టాలంటే రెండు దేశాల విద్వాంసులను ఇంతకన్న ఎక్కువగా అటూ ఇటూ పంపుతూండడమూ, వారిమధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడమూ అవశ్యకమని శ్రీ రాఘవన్ పదే పదే పొక్కి చెప్పేరు

సోవియటులో సంస్కృతాధ్యయనం రంగంలో జరుగుతున్నపని సత్ఫలితాన్ని గురించిచెప్పి కాలానుసారాకుంతలమునూ భగవద్గీతను ఇతర ప్రామాణిక గ్రంథాలను సోవియట్ దేశజనులలోకి అనువదించుకొన్నారన్నారు. భారతదేశపు జాతీయ పద గౌరవంగురించి సోవియట్ పండితులు రిపబ్లిక్కుల ప్రజలు విశేషాసక్తి చూపుతూన్నారు.

అజర్బయిజాన్‌లో 'అగ్నిదేవతా'న్ని ఆయన చూశారు. ఇదొక ముఖ్యమైన పురాతన మందిరం జ్వాలల పేటతో ఇక్కడ అగ్ని ఉపాసన జరిగేది అక్కడ వచ్చిపోయే వారకులు, సన్యాసులు మకాంచేసుకొనేవారు దేవాయవు గదులు, అక్కడ గురుముఖిలిపిలో వున్న వాటిలో ఇప్పటికీ జాగ్రత్త చేయబడివున్నాయి "ఆ రోజులలో ఈదేవాలయం ఒకముఖ్యమయిన మజిలీగా వుండేది" అన్నారు, డాక్టర్ రాఘవన్

రాతిమీదచెక్కిన చరిత్రపూర్వ శిల్పాలనుకూడా ఆయన చూశారు

సంగీతం, నృత్యసంగీతం సంగీత నాటకం, చిత్రలేఖనం మొదలయిన కళలలో బాల ఉన్నతస్థాయి సాధించబడిందక్కడ-అన్నారు.

తమ ప్రయాణాలు చక్కగా ఏర్పాటు చేశారనీ, సోవియటు ప్రభుత్వ సాంస్కృతికశాఖవారు ఆ దేశంలో తమ ఉనికి ఎక్కువ ప్రయోజకరంగా, ఆనందదాయకంగా వుండేందుకు సర్వవిధాల తోడ్పడ్డారనీ శ్రీ రాఘవన్ చెప్పారు "మా తరంమీద సోవియటు ప్రజలు ఎంతో స్నేహపాత్రులు. అతిథి మర్యాదలు చేసేవారున్నూ" అన్నారు.

సుదర్శన్
(ఎయిర్‌కూల్)
జూలై 12 నుండి 15 తేదీ వరకు
రోజూ ఉదయం 11-30 ఆట
"దేవాంతకుడు"
ఎన్ టి రామారావు, కృష్ణకుమారి
ఎస్ వి రంగారావు, రఘురామయ్య
శ్రీలకు 50 పైబడి వయస్సు వయస్కులకు రాబోవు చిత్రం: భూకైలాస్

Prabhat
రోజూ ఉదయం 11 30 ఆట
రాజమకుటం
కొత్త ప్రింటు
ఎన్ టి రామారావు, రాజనులోదక్ సుప్రభ
దర్శకత్వం: ఎ. ఎస్. రెడ్డి

14వ సంయుక్త వారం
శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్
సతీ అనసూయ
ఆకాశవాణి కలర్

తమిళ నాగేశ్వరి కాంతారావు శోభన్‌బాబు
రాజబాబు జ్యోతిలక్ష్మి
రోజూ 2-30, 6-15, 9-30
సాగర్ అంజలి
ఆకాశ, హైదరాబాద్ సికింద్రాబాద్

6వ సంయుక్త వారం
వాసు మినర్వా
"సాన్ భి కభి బహూ థీ"
(ఈస్మన్‌కలర్)
సంజీవ్ వీనా, ధర్మప్రకాష్
రోజూ 3-15, 6-15, 9-30
ఎస్టేట్-సయాజీ, హైదరాబాద్
నోబుల్-పబ్లిసిటీ

నేడే చూడండి
సుందర్‌లాల్ సహతాసమర్పించు
విజయలక్ష్మి పిక్చర్స్ (మద్రాస్)
ప్యార్ కి కహాని
(ఈస్మన్‌కలర్)

నిర్మాత సుందర్‌లాల్ సహతదూండీ
భాగ్యనగరపాఠం, దర్శకత్వం:
రవినగాయిచ్
సంగీతం: రాహుల్ దేవ్‌బర్మన్
తారాగణం: అమితాబ్‌బచన్, జరీనాబాబీ, అమరీరావత్, టిపిగ్రు వ ఆగ
మరియు మోహన్‌బోటి పేమ్‌చోపా
రామకృష్ణ
ఎక్‌కండిషన్డ్ 35 ఎమ్ ఎమ్
రోజూ 3 ఆటలు 2-00 6-15, 9-30
ఆషా మనోహర్
పాతబస్తీ సికింద్రాబాద్
2-15 6-30, 2-30 2-45 6-00, 9-15
రామకృష్ణలో ఉ: 11-00 నుండి 1-00, సా: 4-30 నుండి 7-00 వరకు
మనోహర్: ఆఖర వేళలో ఒక గంట ముందు అడ్వాన్స్ బుకింగ్.
చంద్రకాంత్-రాయచూర్

జెమినీ సమర్పించు
కళ్యాణ మంటపం
మధుమూవీస్
దర్శకత్వం: వి. మధుసూదనరావు
6వ సంయుక్త వారం
దీపక్ ప్యారజైజ్
హైదరాబాదు సికింద్రాబాదు
రోజూ 3 ఆటలు 2-00, 6-15, 9-30
దుర్గాకళామందిర్-వరంగల్



నేడే చూడండి నేడే చూడండి

ఆస్తి చూస్తే వంద ఎకరాలు, అంతస్తు మనసుబుగారి అల్లుడు. కాని భూస్వామిగా వుండక పద్మనాభం పూజలు గణపతిగానే వున్నాడు.... కారణం!

తప్పక చూడండి!

మాఇలవేల్పు
(త్రివిక్రమరావు)
ప్రభాత్ అప్సర రాజేశ్వర్
కాచిగూడ లాల్‌దర్వాజ సికింద్రాబాదు
రోజూ 3 ఆటలు: 2-30 6-15. 9-30.
సుందర్-ఖమ్మం
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్